జి. వీరెడ్డి అండ్ కో రిజిస్టర్డ్
గొపాలపురం, పశ్చిమగోదావరిజిల్లా
సుప్రసిద్ధ ఆయుర్వేద ఔషధములు
బాపిరాజు మహాపాడు
సర్వరోగ నివారిణి సర్వామహా వ్యాధులకుప్రధాన చికిత్స

Regd, No. M. 1118

# ఆంధ్రపత్రిక

నడపటం 47 సంవత్సరం 102

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 12-7-1960 xxx THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

301179

ఈ వారం ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి!
కుటుంబములో ప్రతి ఒక్కరు చదువదగిన కథలు, విశేషాలు తొన్నో ఉన్నాయి!!

# కేంద్ర ఉద్యోగుల సమ్మె సందర్భంలో అనేక ప్రాంతాల్లో అరెస్టులు

## సభలు, ఊరేగింపులపై అన్ని నగరాలలో నిషేధాజ్ఞ

### భారతప్రభుత్వ సంస్థలకు పోలీస్ కాపలా

### తంతి, తపాలా, రైల్వే మొదలైన ప్రజావసర శాఖలలో పనికి అంతరాయంలేకుండా ఏర్పాటు

**న్యూఢిల్లీ, జూలై 11:** దేశమంతటా ఈ అర్ధరాత్రినుంచీ కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె తప్పనిసరి కావటంతో, ఈ ఉదయం లగాయతు అనేకచోట స్థానిక సమ్మె నాయకులను పోలీసులు అరెస్టుచేయడం మొదలుపెట్టారు. హైదరాబాదు, మద్రాసు, బొంబాయి, కలకత్తా, విజయవాడ మొదలైన అన్ని నగరాలలోనూ, పట్టణాలలోనూ సభలు, ఊరేగింపులు నిషేధిస్తూ ఉత్తరువులు జారీచేశారు.

ప్రతిచోటా, కేంద్రసంస్థలకు పోలీసుకాపలా ఏర్పాటు చేశారు. ప్రజావసరశాఖలైన తంతి, తపాలా, రైల్వేలలో పనికి అంతరాయం కలుగకుండా తగు ఏర్పాట్లుచేశారు.

సమ్మె ఉపసంహరించనిదే చర్చలు లేవని ప్రభుత్వము, ప్రభుత్వ వైఖరి మారనిదే సమ్మె చాలించేది లేదని సిబ్బంది నాయకులు స్పష్టంచేశారు.

రాజీచర్చలు విఫలమైనట్లు ప్రకటన వెలువడడంతోనే, ఈ తెల్లవారుఝామునే ఢిల్లీ పోలీసులు, స్థానిక సమ్మెనాయకులను అరెస్టు చేశారు.

అరెస్టయినవారిలో అఖిల భారత టెలిగ్రాఫ్ ఇంజినీరింగ్ సిబ్బంది సంఘ కార్యదర్శి శ్రీ ఓ. పి. గుప్త, ఉత్తర రైల్వే సిబ్బంది యూనియన్ ప్రధాన కార్యాలయశాఖ అధ్యక్షుడు రఘువీర సర్దీ. ఉత్తరరైల్వే అక్కౌంట్సుశాఖ యూనియన్ కార్యదర్శి చమన్‌లాల్ మధా వున్నారు.

ఈ అరెస్టులన్నీ పంజాబ్ రాష్ట్ర భద్రతాచట్టం సెక్షన్ క్రింద క్రి. ప్రొ. కోడ్ 107/151 సెక్షన్ క్రిందజరిగాయి.

రాజధానినగరంలో కీలక స్థావరాలన్నింటిలోనూ, 7 చోటలుండే పోలీసులు, హోంగార్డులు ప్రత్యేక పోలీసు అధికారులు కాపలాకాస్తున్నారు.

### కాలికట్‌లో ఇద్దరి అరెస్టు

చట్టవిరుద్ధంగా సమావేశం జరిపారని, సమ్మెకు పనివాళ్లను ప్రేరేపించారని సెంట్రల్ టెలిగ్రాఫ్ కార్యాలయంలో 7 గురిపై కేసు రిజిస్టరుచేసి వాళ్లలో ఇద్దరిని ఈ ఉదయం అరెస్టు చేశారు. నిన్న ఉదయం, తనను కొట్టారని సెంట్రల్ జనరల్ టెలిగ్రాఫ్ జనరల్ ఫిర్యాదుచేయగా ఈ ఏడుగురిపై కేసు పెట్టారు.

### రాష్ట్ర రాజధానిలో నిషేధాజ్ఞ

సికిందరాబాదు రైల్వే పోలీస్ సూపరింటెండెంట్, రైల్వే భూములలో ఎటువంటి సభలు ఊరేగింపులు జరుపరాదని, కరపత్రాలు, కత్తులు వగైరాలు ధరించి రాకూడదని రాష్ట్ర రప్పలు ప్రోనుచేసి పెట్టరాదని నిషేధాజ్ఞ జారీ చేశారు. ఇది నిన్న రాత్రినుంచీ అమలులోకి వచ్చింది.

హైదరాబాదు సికిందరాబాదు నగరాలలో ఊరేగింపులనిషేధిస్తూ నిన్న అర్ధరాత్రినుంచీ నిషేధాజ్ఞ జారీచేశారు. ఈ ఉత్తరువు జులై 15వరకూ అమలులో ఉంటుంది.

### జలీల్ పై గురిలో ఒకని హత్య

కేంద్ర ఉద్యోగుల సమ్మెను బలపరుస్తు నగరంలో నిన్నరాత్రి ఊరేగింపు జరిగిన సందర్భంలో అల్లర్లు చెలరేగాయి. కొట్టాటలు కత్తిపోట్లు సంభవించాయి. ఇందువల్ల ఒక వ్యక్తి చనిపోయాడు, ముగ్గురుగాయపడ్డారు.

ఒక బియ్యం గిడ్డంగిని దోచేశారు. మరో ఇంటికి నిప్పుపెట్టాలని ప్రయత్నించారు కాని, పోలీసులు అరకులో రావడంవల్ల తప్పిపోయింది.

### విజయవాడలో నిషేధాజ్ఞ

పోలీస్ చట్టం 80 వ సెక్షన్ అనుసరించి, ముందుగా 24 గంటలు ముందుగా అనుమతి తీసుకొనిదే సభలు ఊరేగింపులు జరపరాదని నిన్న రాత్రి నిషేధాజ్ఞ జారీచేశారు. ఈ చట్టంలో 8 చేలముంది కేంద్ర ఉద్యోగులున్నారు. జూలై 11-12 అర్ధరాత్రి నుంచీ ప్రారంభమయ్యే సమ్మె సందర్భంలో ఈనిషేధాజ్ఞ జారీచేశారు. మళ్లీ ఉత్తర్వు చేసేవరకూ ఇది అమలులో ఉంటుంది.

### కలకత్తా నగరంలో

కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఆహారాత్రాలు కాపలా కాయడానికి తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ముఖ్యంగా కలకత్తా భారీపరిశ్రమల మండలానికి ప్రధాన లింకుగాఉన్న ట్రంకురోడ్డు కాపలా కాయడానికి గట్టిఏర్పాట్లు

8 వ పేజీ చూడుడు

## విమానం గిల్లంతు

కారక్, జూలై 10: కాంగోలో ఎయిర్ లైన్సుకు చెందిన భారత డకోటా విమానము ఈ దినం ఉదయం 11 గంటల నుండి కన్పించటంలేదు. దీనిని కల్నల్ ఎవిలోమన్ కంపెనీవారు అద్దెకు తీసుకున్నారు. ఈ విమానంలో 18 మంది ప్రయాణీకులు, విమానం నడిపేవాళ్ళు వున్నారు.

ఈ విమానం మార్గతప్పిన శూన్యప్రాంతంలో, చెకం ప్రారంభించారు. వాతావరణ పరిస్థితి చేయందుకు నేడు చెకటం కష్టమైంది. రేపు మరల చెకటం కొనసాగిస్తారు.

## శ్రీ లుమంబా సహాయానికై రొడీషియా దళాల సంసిద్ధత

**లండన్, జూలై 11:** కాంగోలోని కటంగారాష్ట్రంలో శ్వేతజాతి వారిపై తిరుగుబాటు జరిపిన ఆఫ్రికన్ సైనికులను బెల్జియమ్ సైన్యాలు నిన్నటే అణచివేసినవి. కటంగా అల్లర్లలో కొంతమంది యూరోపియులు హతులైనారు.

తన ప్రభుత్వం అనుమతిలేనిదే బెల్జియమ్ సైన్యాలు శోక్యం కల్పించుకోరాదు తమ స్వాతంత్ర్యాన్ని భగ్నపరచడమేనని ఇటి విద్రోహాన్ని సహించబోమని కాంగో ప్రధాని శ్రీ పాట్రిస్ లుమంబా ఖండించగా కాంగో విదేశాంగమంత్రి శ్రీ జస్టిన్ బాంబోకో అభ్యర్థనపై బెల్జియమ్ సైన్యాలు శాంతిరక్షణకు దిగినవని బెల్జియమ్ విదేశాంగ మంత్రి శ్రీ విలియరీ పైనీ ప్రకటించారు.

శ్రీ బొంబాకో గతరాత్రి కాంగో రాజధాని లియోపాల్డు విల్లీలో ఒక ప్రకటన చేస్తూ ఎలిజబెత్ విల్లీ అల్లరులలో ఏడుగురు యూరోపియనులు మరణించారన్నారు. అక్కడ నిన్న మధ్యాహ్నం నిశేధిపరిక్షులను చక్కబరిచామని బెల్జియం ప్రభుత్వం బ్రస్సెల్స్‌లో ప్రకటించింది.

కటంగా రాజధానిఅయిన ఎలిజబెత్ విల్లీలో తిరుగుబాటును బెల్జియమ్‌దళాలు నిన్న అణచివేసినవి. కపోలోనిలూంబూర్ నగరం విప్లవకారుల వశమైనది. బెల్జియమ్ పారాట్రూప్‌దళాలు ఆనగరంలోకి (పారాట్రూప్‌ద్వారా) దిగినవి.

### రొడీషియాదళాల సంసిద్ధత

ఉత్తరరొడీషియా సరిహద్దు పొడవునా ఫెడరల్ ప్రభుత్వం సేనలను సమీకరించి వుంచింది. అలికొంగోలో ప్రవేశించినవన్న వార్తలు నిజంకావని అతి విశ్వసనీయంగా తెలియవచ్చింది. ప్రధాని సర్ రాయ్‌వెలెన్స్కీ గతరాత్రి సాలిస్బరీలో ఒక ప్రకటనచేస్తూ, తమ సైన్యం సహాయానికి కటాంగానుంచి చేరిన విజ్ఞప్తిగురించి ప్రస్తావించారు. కాంగో కేంద్ర ప్రభుత్వం ఆమోదితమైన అభ్యర్థనచేరితే తప్ప తాము దర్యాప్తీసుకోలేమని, కాంగ్రెసు అధికారులకు బెల్జియంతిసహాయం చేసేందుకు తాను సిద్ధంగా వున్నానని అన్నారు. ఇంతవరకు కేంద్రంనుంచి అభ్యర్థన రాలేదన్నారు.

### కటంగాలో స్వతంత్ర ప్రభుత్వం: బ్రిటన్ వెఱవరి

కటంగా ప్రభుత్వం తమసహాయాన్ని కోరినమాట నిజమేనని బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యాలయ ప్రతినిధి లండన్‌లో గతరాత్రి గ్రహపరిచారు. అయితే ఆ ప్రభుత్వాన్ని తాము గుర్తించలేదు కాబట్టి సహాయం నెయ్యబోమన్నారు. ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ కాంగోలో సంబంధాలు క్రొంచుకొని స్వతంత్ర ప్రభుత్వం ఏర్పాటు చేశామనీ శ్రీ పోలే వాదనను తాము గుర్తించమని అన్నారు కూడా.

### కాంగోలో పరిస్థితి విషమం

కాంగో రాజధాని లియోపాల్డువిల్లిలో గతరాత్రి కాల్పులు విశేషంగా జరిగినవి. గాంక్విలాట్ విల్లీలో పరిస్థితి విషమంగావుంది. బెల్జియనులు ఇంకా పరారీఅవుతున్నారుయూరోపియనులను స్త్రీలను-పిల్లలను కాంగోనుంచి పంపించివేసే కార్యక్రమం మరింత త్వరితంగా ఉగ్రతంగా సాగుతున్నది.

పొరుగు రాజ్యాలైన ఉగండా, రొడీషియా, పోర్చుగీస్ అంగోలాలకు కాందిశీకులు తండోపతండాలుగా చేరుతున్నారు.

## పశ్చిమ టిబెట్‌లో తీవ్ర కిల్లోలం

ఖట్మాండూ, జూలై 10:—పశ్చిమ టిబెట్‌లో తిరుగుబాటు కనివిని ఎరుగనంతటి భయంకరంగా సాగుతున్నదని ఇక్కడకు వార్తలు చేరినవి.

షెకర్జింగ్‌లో విప్లవాన్ని చైనీయులు పూర్తిగా అణచివేశారు. అక్కడి నైనా-నేపాల్ సరిహద్దు గుండా రాకపోకలు తిరిగి సాగుతున్నవి.

5000 మంది టిబెట్ శరణార్థులు ఎవరెస్ట్ మండలంలోని సరిహద్దు దాటి సోలుఖుంధు జిల్లాలో (నేపాల్) శరణు జొచ్చారు.

## వ్యవసాయ మంత్రి పర్యటన

హైదరాబాద్, జులై 11: వ్యవసాయ మంత్రి శ్రీయస్. రామచంద్రారెడ్డి 18 తేదీన నెక్కొండ వెళ్లి అంత్రికే తిరిగి వస్తారు.

## దక్షిణాఫ్రికాతో చర్చలకు సమితి కార్యదర్శి ప్రయాణం

### సోమాలీలాండ్ కాంగోలోకూడా పర్యటన

న్యూయార్క్, జూలై 10: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్ షెల్డు దక్షిణాఫ్రికా, సోమాలీలాండ్, కాంగోలలో 5 వారాల పర్యటనకై నిన్నరాత్రి బయలుదేరారు.

జూలై 24 న జెనీవాలో శ్రీ హామర్ షెల్డు ఆర్థిక సాంఘిక పరిషత్ సమావేశానికి హాజరవుతారు. తరువాత సమితి ప్రధానకార్యదర్శి కేంద్రప్రభుత్వ సభ్యులతో సంప్రతించేందుకై దక్షిణాఫ్రికాకు వెళ్లితారు. ఐక్యరాజ్య సమితి చార్టర్‌లోని సూత్రాలను, ఉద్దేశాలను తప్పక అనుసరించేట్లు చేసేందుకు దక్షిణాఫ్రికా ప్రభుత్వ సభ్యులతో శ్రీ హామర్ షెల్డు సంప్రతించవలసిందిగా భ్రాతాసంఘం తీర్మానించింది.

సార్వభౌమిల్లీలో అల్లరులు మూలంగా చాలామంది మరణించిన తరువాత ఈ తీర్మానము చేయబడింది.

దక్షిణాఫ్రికానుండి శ్రీ హామర్ షెల్డు సోమాలియా, కాంగో రిపబ్లిక్‌లకు వెళ్లితారు. అక్కడి ప్రత్యేక రాజకీయ వ్యవహారాల నిర్వహిస్తున్న సహాయ కార్యదర్శి డా॥ రాల్ఫ్‌బంచ్‌ను శ్రీ హామర్ షెల్డు కలుసుకుంటారు. డా॥ బంచ్ ఇప్పుడు కాంగోలో ఉన్నారు. సమితి ప్రధానకార్యదర్శికి అక్కడి సంగతులను ఈయన తెల్పుతారు.

భీమవరం క్రీ-ఎన్ సెక్షన్ బ్లాక్ ప్రారంభోత్సవ సందర్భమున (జూలై 5 న) ప్రణాళికాశాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి జ్యోతి వెలిగిస్తున్న దృశ్యం. 1. శ్రీ గాదిరాజు జగన్నాథరాజు ఎం. ఎల్. ఏ., 2. భీమవరం శాసన సమితి బ్లాకు ప్రెసిడెంటు శ్రీ బి. కె. డి. వి. సత్యనారాయణరాజు, 3. జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ పి. ఆదినారాయణరెడ్డి చిత్రంలో ఉన్నారు.

## అరెస్టు కాగానే సస్పెన్షన్; శిక్షపడగానే బర్తరఫ్

### తాత్కాలిక సిబ్బందికి తక్షణం ఉద్వాసన: తీవ్ర చర్యలకు కేంద్ర మంత్రివర్గ నిర్ణయం

### సమ్మె నోటీస్ ఉపసంహరిస్తేనే చర్చలకు అవకాశం

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 11: సమ్మెలోపాలొనే సిబ్బంది అందరినీ బరతరఫ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తరువు చేసినట్లు తెలిసింది.

తాత్కాలిక సిబ్బంది అందరినీ ఉన్నపళ్లగా తొలగించివేస్తారు. భూయాపుసిబ్బందికి ఎందుకు తీసివేయరాదో నోటీసులు ఇచ్చి తీసివేస్తారు.

ఆర్డినెన్సుమూలంగా విధించబడే శిక్షలుకాక అదనంగా ఈ శిక్షలు విధిస్తారు.

ఆయా శాఖలలో అనవసరంగా వుంటున్నవారినీ, అసమర్థులనూ, క్రమశిక్షణను లెక్కచేయనివారినీ తొలగించివేసి, తొలగింపబడిన మంచి ఉద్యోగులే వుండేటట్లు చేయటానికి శాఖాధిపతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొంటారని భావించబడుతోంది.

వివిధ ప్రాంతాలకు రకరకాల పెద్ద ఉద్యోగులను పంపారు. వీరిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు పలహారాలు ఇవ్వటం కాదనీ, కేంద్రప్రభుత్వానికే ఆయా ప్రాంతాల పరిస్థితులను గురించి తెలియజేస్తూ, అవసరాన్నిబట్టి అక్కడి కేంద్ర వుద్యోగులపై చర్య తీసుకోవటమనీ అలిసింది.

పి. టి. ఐ. విలేఖరి ఇట్లా వ్రాస్తున్నాడు: సమ్మెచేసే ఉద్యోగులలో అరెస్టు అయినవారిని వెంటనే సస్పెండు చేస్తారు. వారిలో శిక్షలు పడినవారిని బర్తరఫ్ చేస్తారు.

తాత్కాలిక సిబ్బందిలో సమ్మెచేసే వారికి వుద్యోగంలోనుంచి తీసివేస్తున్నట్లు నెలగోజుల నోటీసులు ఇస్తారు.

ఈ యీ చర్యల సందర్భంలో ఉత్తరువులు జారీచేయటానికి అచ్చు వేసినవి గానీ, సైక్లోస్టయిలు చేసినవి గానీ నోటీసులు సిద్ధంగా వుంటాయి.

కొన్ని కార్యాలయాలకు మెడికల్ లీవు అప్లికేషన్లు దొంతర్లు దొంతర్లుగా వచ్చాయట. ఆయా వుద్యోగులు తమకు నిజంగా జబ్బుగావున్నట్లు తగిన నిదర్శనాలు చూపకపోతే వారినికూడా సమ్మెచేసే వారినిగానే ఎంచి శిక్షించుతారు.

కేంద్ర మంత్రిమండలి నిన్న 2½ గంటలసేపు సమావేశమైంది. సమ్మెలో పాల్గొనే సిబ్బందిపై తీవ్రచర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలోనే నిర్ణయించింది.

సిబ్బంది సమష్టి కార్యావరణ సంఘం సమ్మెను ఉపసంహరిస్తే తప్ప, వారితో సంప్రతింపులు జరపరాదని కూడా కేంద్ర మంత్రిమండలి నిర్ణయించింది.

సమ్మె జరిగేటట్లయితే రోజూ సమావేశం అవుతూ వుండాలనికూడా మంత్రిమండలి నిర్ణయించుకొన్నది.

### కుర్దారోడ్ రైల్వేలో సమ్మెకు విముఖత్వం

(స్వకీయ విలేఖరి)

భువనేశ్వర్, జూలై 10: కుర్దారోడ్డు రైల్వేజిల్లా 10000 మంది రైల్వేసిబ్బంది వున్నారు. కేంద్ర ఉద్యోగుల సమ్మె పిలుపును వీరిలో చాలామంది పాటించరని అధికార, అనధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. నూటికి 75 మంది కూడా సమ్మెలో పాల్గొనరని వీరు అంచనా వేశారు.

దక్షిణ రైల్వే పనివారి కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. సింహాచలం అధ్యక్షతన బాలాసోర్ నుంచి బరంపురం వరకు గల అని బ్రాంచిల కార్యకర్తలు నిన్నను ఇక్కడ సమావేశమైనారు. రైళ్లు, పనిపనులలో అధికారులకు సహాయపడడానికి సిద్ధంగా వుండాలని ఆ సింహాచలం ఈ సమావేశంలో సభ్యులందరికీ విజ్ఞప్తి చేశారు.

ఖరగ్‌పూర్ నుంచి బాలేరు వరకు గల భాగం తన అజమాయిషీలోవుందని, వాల్తేరులోనీ లోకో సిబ్బంది యావత్తూ తమ కాంగ్రెసు కింద వుందని, వాల్తేరుమంచి విజయనగరం వరకు గ్యాంగ్‌మెన్‌లు రైల్వే యూనియన్ కింద వుందని శ్రీసింహాచలం నివరించారు.

## పరిషత్ అధ్యక్షత: శ్రీ మాడపాటి ఎన్నిక

### కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, జూలై 11:— ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందర్భంలో శ్రీ మాడపాటి హనుమంతరావుగారిని పలువురు సభ్యులు అభినందిస్తూ వ్రసంగించారు. శ్రీ హనుమంతరావు ప్రసంగములకు ప్రత్యుత్తరిమిస్తూ శాసనమండలి కార్యకలాపాలను పూర్వముపలెనే నిష్పాక్షికంగా నిర్వహించడానికి శాయశక్తుల కృషి చేస్తామనీ, అందులో సభ్యుల సహకారము పూర్తముగా ఉండగలదని ఆశిస్తున్నామని చెప్పారు.

తొలుత శాసనమండలి కార్యదర్శి శ్రీ సూర్యారావు నాయుడు గవర్నరు ప్రకటన సభవారికి నివేదిస్తూ నూతన సభ్యులు ప్రమాణాలు చేయడానికి పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ జి. సుబ్బరాజు అధ్యక్షతన వహిస్తారని తెలిపారు.

అనంతరము సభకు కొత్తగా ఎన్నికైనవారు, చెనుక సభ్యులుగావుండి మరల ఎన్నికైనవారు పిరి మంది సభ్యత్వ ప్రమాణాలు స్వీకరించారు.

మొదట శాసనసభ నియోజకవర్గము నుంచి కాంగ్రెసుపక్ష సభ్యులచే ఎన్నుకోబడిన పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ మాడపాటి హనుమంతరావు తెలుగులో ప్రమాణాలు స్వీకరించారు తరువాత ఈ క్రింది సభ్యులు వరసగా ప్రమాణ స్వీకరణ చేశారు. శ్రీమతి ఫెజున్నీసా బేగం, శ్రీమతి కమలా పంతీవరావు, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి, శ్రీయుతులు కె. ఆదిశేషులునాయుడు యం. అత్తుర హుమాన్, మూమిడిపూడి ఆనందం యం. అజామద్దీన్ ఎద్దుల ఈశ్వరరెడ్డి ఇర్షి లింగయ్య, కె. వి. నారాయణరెడ్డి, యన్. యం. వినియమ్సు వి. పి. రాఘవాచారి రుద్రిరాజు రామలింగరాజు ఎస్. రామిరెడ్డి. ఆంధ్ర పత్రిక సంపాదకులు శ్రీ ఎస్. శంభుప్రసాద్ వుప్పువల్లి సత్యనారాయణమూర్తి, ఎ. సీతారామరెడ్డి అప్పెంశేషారావు, షేక్ గాలీబ్, చిట్టూరి సుబ్బారావు చౌదరి మదూరి సుబ్బారెడ్డి, ఎ. వెంకట్రరెడ్డి రాజు వెంకట సుబ్బారావు.

అనంతరము అధ్యక్షస్థానములోవున్న శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షుడి పదవికి శ్రీ మాడపాటి హనుమంతరావుగారిపేరు ఒక్కటే ప్రతిపాదించబడినందున వారు ఏకగ్రీవముగా ఎన్నికైనారని హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. అప్పుడు సభలోంచి మాడపాటి హనుమంతరావుగారిని సభానాయకులు శ్రీ కె. వి. రంగారెడ్డి, ప్రతిపక్షముపక్షాన శ్రీ కొల్లా వెంకయ్య అధ్యక్షస్థానము వరకు తీసుకొనివెళ్ళి ఆ పీఠముపై ఆసీనులను చేశారు. శ్రీ సుబ్బరాజు అధ్యక్షులను అభినందించారు.

సభానాయకుడు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి శ్రీ మాడపాటి వారు మరల అధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినందిస్తూ ఇలా చెప్పారు. "శ్రీ మాడపాటి హనుమంతరావుగారు తెలంగాణావారికి ఆంధ్రులకు సుపరిచితులు. వారి ప్రతిభ కేవలం ఆంధ్ర మాత్రమే కాదు. వారు ఆంధ్రమహాసభ అధ్యక్షులు. వారు హైదరాబాద్ నగరపాలక సంస్థకు అధ్యక్షుడవదవినిగాని తుదకు శాసనపరిషత్ అధ్యక్షుడవదవినిగాని వారుకోరిక వారు కాదు. మా ప్రోద్బలమువల్లనే ప్రతిపక్షవారు అంగీకరించక తప్పలేదు. ఈ సభా వ్యవహారాలను గత రెండేళ్లుగా వారెంతో చక్కగా నిర్వహించారో మనకందరికీ బాగా తెలుసు. వారు ఎట్టి కంఠరగోళం లేకుండా సభా వ్యవహారాలను నిర్వహిస్తున్నారని శ్రీ సీలం పంబీరెడ్డి ప్రశంసించి వున్నారు. వారు మళ్లీ అధ్యక్షులు కావడము పంతోషకరము. వారిని అంగుకు అభినందిస్తున్నాము.

శ్రీ కొల్లా వెంకయ్య (కమ్యూనిస్టు) జాతీయోద్యమాలలో పంతులుగారు పహించిన ప్రధాన పాత్ర వలనే రెండుమార్లు వారు ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నికయ్యే భాగ్యము లభించిందనీ, ప్రతిపక్షమువారి వాక్కులను వారు పరిశీలించవలసి వుంటుందనీ, వారు తమధర్మాన్ని నిష్పాక్షికముగా నిర్వహించ గలరని ఆశిస్తున్నామని అన్నారు.

### అల్లూరి ప్రశంస

పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆంధ్ర జాతీయోద్యమ పితామహులుగా పేరుగాంచిన అగ్ర ఆంధ్రనాయకుల కోవకు చెందినవారు శ్రీ మాడపాటి హనుమంతరావుగారనీ, ఆంధ్ర తెలంగాణా సమైక్య కృషికి, ఆంధ్ర జాతి పేరు ప్రతిష్టలు ఇనుమడించడానికి వారుచేసిన కృషి

(శేష పేజీ చూడుడు)

బాయిరాజ్

"మీ వాళ్ళు వస్తుంటారు కదా! వాళ్ల అతు నీళ్ళు పోస్తువ్వాలుకొండి: నాచేత వాళ్లు పోయించుకోరు; ఇంటి కప్పెగిరిపోయేలా గోంతు చేస్తారు!"

అందానికి—చక్కటి శరీర ఛాయకు
రాజా స్నో
Raja SNOW
USE RAJA EASTURN SOAP FOR LUXURY BATH
RAJA BAR SOAP FOR EASY WASHING
MANYAM & CO., BANGALORE-20

కంపెనీ సమావేశము:

# ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్

1960 జూన్ 29 వ తేదీ బుధవారం హైదరాబాద్‌నందు జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్సు కార్పొరేషన్ నాలుగవ వార్షిక సర్వసభ్య సమావేశములో, పై కార్పొరేషన్ చేర్మన్ శ్రీ బిక్కిన వెంకటరత్నం ఎం.ఎల్.సి. గారి ఉపన్యాసము—

సుహృదయులారా!

మన శాలంగవ సమావేశమునకు మిమ్ము నేను హృదయ పూర్వకముగా ఆహ్వానిస్తున్నాను. 1960 మార్చి 31వ తేదీతో అంతమైన పాలుపరి లెఖలు స్టేటుమెంట్లన్నియూ మీకు యిదివరకే అందజేయబడియున్నవి గాన, మీ అనుమతితో, అవన్నియూ యిప్పుడు యిచ్చట చదువబడినవిగా భావింపగోరుచున్నాను.

బోర్డులోని నా సహచరులు నన్ను మరొక పరమునకు బోర్డు ఆఫ్ డైరెక్టర్ చేర్మన్‌గా నుండుటకు శిఫార్సు చేసినందుకు వారికిని, ఆ ప్రకారమే నన్ను తరల చేర్మన్‌గా నియమించినందుకు మన రాష్ట్రప్రభుత్వమునకు నేను ప్రథమమున నా కృతజ్ఞత తెలుపుకొనగోరుచున్నాను.

1959-60 కాలములో కార్పొరేషన్ నందలి పనుల సమీక్షలన్ యీ ఏడాది కాఖలైన పరిష్కరింపబడిన దరఖాస్తుల సంఖ్య వృద్ధిఅయినదని తెలియుచున్నది. రు. 62,58,500 ల మొత్తమునకై 42 దరఖాస్తులు కాఖలైనవి. అందులో 34 దరఖాస్తులు రు. 42,00,500 ల మొత్తమునకు తీర్మానింపబడినవి. గత పాలు వ్యాపారముకంటే యీ పాలు వ్యాపారము పెరిగిందని యీ అంకెలే ఋజువు పరుచున్నవి. ఈ ఏడాది రు 11,43,377 దరఖాస్తుదార్లకు పంచబడినది. జరుగుచుండే సంవత్సరములో యీ మొత్తము యింకా అధికం కాగలదు. ఏలన, జరిగిన యేడాది దరఖాస్తుల సెక్యూరిటీ వగైరాల తనిఖీలు అన్నియు పూర్తి అగుట, పరిశ్రమలయంత్రాలు వచ్చి నెలకొల్పేందుకు సిద్ధంగా వుండుట యివే యిందుకు ముఖ్య కారణాలు. ఆయా పారిశ్రామిక సంస్థలు దొడ్డుర్కొనవలసిన సమస్యలన్నింటిని, వార్లకు ఋణములను యిప్పుడప్పుడు, యీ సంస్థ తగు రీతిగా పరిశీలించుచున్నది. ఈ సందర్భములో, కార్పొరేషన్‌కు, పారిశ్రామిక సంస్థలకు గల సంబంధము, అన్యోన్యసహకారమైనట్టిదేగాని, ఒకవైపు వ్యవహారము గాదనియు, ఆయా సంస్థలు తమ భాగ్యతలు నిర్వరించి తగినట్లుగా నడవలెనియు, అట్లు చేయుచుట వలన, యీ సంస్థకైన నిజముగా దేశానికైన ఇబ్బందులు రిగిన, యీ సంస్థ మిత్రుడుగానూ, హార్దదర్శకుడుగానూ - మరొక విధముగాగాక, పరింపవచ్చునియు, నేను గట్టి చెప్పవలచితిని. పారిశ్రామిక సంస్థలు తిరుగ కెల్లింపు చెయుటలో కూడా న్యాయములు వలసనూ, కార్పొరేషన్ కార్యక్రమములు సక్రమంగా జరుగ చేసినందుకున్న నేను పై విధముగా విధిశేష చెప్పవలసి వచ్చింది.

ఈ యేడాది వచ్చిన దరఖాస్తులు గత సంవత్సరపు అనేక రకములై నవిగా భాసిస్తున్నందున, రాష్ట్రము లో పరిశ్రమలు పారిశ్రామిక అభివృద్ధి కలుగుటకు అవి ఉదాహరణగా వుండగలవని నేను నమ్ముచున్నాను.

1959, 1960 ఫైనాన్సు చట్టములు, వాటాదార్లకు చెల్లించవలసిన డివిడెండ్లపై పన్నులు రాబట్టుటకు ఒక విధానమును యేర్పరచెను. అందుచేత, ఫైనాన్సు చట్టములప్రకారము, విధించిన లెట్టు ప్రకారము డివిడెండ్లపై కార్పొరేషన్ పన్నులు మొత్తం తగ్గింపవలసిన ట్లేర్పడినది. రు. 4,07,461 విలువగల రెండు ఋణముల పద్దులు ఫలింపుకురాకముందే చెల్లించి వేయబడినవి. పరిశ్రమకు అనేక విధములుగా కమర్షియల్ బ్యాంకులు కలిగించు వసతులే యిందుకు ముఖ్య కారణములు. కమర్షియల్ బ్యాంకులు పారిశ్రామిక సంస్థలకు మధ్యమార్గమైన విధమున ధనసహాయము చేయుచు, మనకు ఆర్థిక రంగములో బలమైన పోటీదార్లుగా యేర్పడిరని మనము గుర్తించియున్నాము. ఇతర ఆర్థిక సహాయ సంస్థలయొక్కయు, సహకార సంఘముల విషయములో కాపిటల్ మార్కెట్టుయొక్కయు అంతర్యోగ్యత యేమి అర్థికావసరములకు తగు సహాయము చేయుట యేయగుటవలన, కార్పొరేషనులు కూడా ఆర్థికాభివృద్ధికి తగువిధంగా సహాయము చేయుచున్నందుకు తృప్తిపొందవలసియున్నది. ఈ విధముగా కమర్షియల్ బ్యాంకులు, కార్పొరేషనులు సమానస్థాయిలో, సంఘీభావముతో పనిచేయవలెననియు, దేశ పారిశ్రామికాభివృద్ధికి, దేశ ఆర్థికాభివృద్ధికి తమ తమ పాత్రలను పరిపూర్ణరీతిగా నిర్వహింపవలెననియు నా లక్ష్యమైయున్నది.

మన రాష్ట్రప్రభుత్వము, ఒక పారిశ్రామికాభివృద్ధి సంఘమును యేర్పరుచవలెనుచున్నది. ఈ సంఘము పారిశ్రామిక యూనిట్లు, ప్రణాళికలు, స్థాపన, నిర్వహణ వ్యవహారములను చూచుకొనగ ఉద్దేశింపబడినది. లఘు పరిశ్రమల అభివృద్ధికై మరొక సంఘమును కూడా స్థాపింపవలచియున్నారు. ఈ సంఘము తన వివిధ కార్యక్రమములకు తోడు, యీ లఘు పరిశ్రమలు, ప్రభుత్వ కంట్రాక్టులు పొందుటకు, ఎగుమతి వసతులతో సహా కూడిన మార్కెటింగు సహాయము, బాయిదాపద్ధతిలో చెల్లించుటకువీలుగా యంత్రపరికరములు యంత్రపుపనిముట్లు సరఫరా చేయుట వగైరా పనులు చేయగలదు. ఈ సంఘములు స్థాపించినదొడలే రాష్ట్రములో పారిశ్రామిక పురోగతులు బలపడగలవు. మన కార్పొరేషన్ ఇతర యేజెన్సీలతో కలిసి, పారిశ్రామిక సంస్థలకు ఆర్థిక సహాయము చేయుటలో తన బాధ్యత నిర్వహించగలదు.

దేశములోని వివిధ ప్రాంతములలో నెలకొల్పబడు యీ లఘుపరిశ్రమలు నిరుద్యోగ నివారణకు, ప్రాంతీయ పారిశ్రామిక హెచ్చుతక్కువలు నివారించగలవనుగానూ ఎంతగానో ఉపకరించగలవు. ఈ పరిశ్రమలు ఎగుమతి పరిశ్రమలకు అవసరమైన ప్రభుత్వ అభివృద్ధికై అనుదినము శ్రమించుచున్నవి. నా కృతజ్ఞత తెలుపుచున్నాను.

సుహృదయులారా, యీ గత పాలు లెఖలను అంగీకరింపవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

అనుకూలముగానూ, అధిక లాభదాయకముగానూ, యీ కార్పొరేషన్ తన విధానములు మార్చుచేసి రూపొందించుకొనుటకు అనేక సలహాలుయివ్వబడినవి. ఈ సమాలోచనల ఫలితముగా కార్పొరేషనులు పనిచేయవలసిన నిర్ణీత విధానములు రూపొందింపగలవని నేను ఆశిస్తున్నాను.

మనదేశములో ప్రస్తుతము క్రొత్తగా అనుసరిస్తున్న దీర్ఘకాల ఋణముల మంజూరువలనకలుగు స్వాభావికమైన ప్రమాదము గుర్తిస్తూ, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా యు, మన రాష్ట్ర ప్రభుత్వమున్ను ఒక ప్రత్యేక రిజర్వునిధినేర్పాటు చేయుటకు ఆలోచించుచున్నారు. ఈ రిజర్వుఫండు పై రెండు సంస్థలుపొందు డివిడెండ్లనుండి యేర్పరచి, కార్పొరేషన్ రిజర్వులను, పుండవలసిన మొత్తము, వాడవలసిన విధానముగానూ రూపొందించుటకు అవకాశమైనట్టి విషయమై కొన్ని మరతులను విధిస్తూ, వృద్ధిపర్చుట కుపయోగింప తలుస్తున్నారు. ఈ ప్రతిపాదనలు త్వరగా ఫలించి, పై నిధి యేర్పడగలదని నేను నమ్ముచున్నాను.

1959, 1960 ఫైనాన్సు చట్టములు, వాటాదార్లకు చెల్లించవలసిన డివిడెండ్లపై పన్నులు రాబట్టుటకు ఒక విధానమును యేర్పరచెను. అందుచేత, ఫైనాన్సు చట్టములప్రకారము, విధించిన లెట్టు ప్రకారము డివిడెండ్లపై కార్పొరేషన్ పన్నులు మొత్తం తగ్గింపవలసినట్లేర్పడినది. రు. 4,07,461 విలువగల రెండు ఋణముల పద్దులు ఫలింపుకురాకముందే చెల్లించి వేయబడినవి. పరిశ్రమకు అనేక విధములుగా కమర్షియల్ బ్యాంకులు కలిగించు వసతులే యిందుకు ముఖ్య కారణములు. కమర్షియల్ బ్యాంకులు పారిశ్రామిక సంస్థలకు మధ్యమార్గమైన విధమున ధనసహాయము చేయుచు, మనకు ఆర్థిక రంగములో బలమైన పోటీదార్లుగా యేర్పడిరని మనము గుర్తించియున్నాము. ఇతర ఆర్థిక సహాయ సంస్థలయొక్కయు, సహకార సంఘముల విషయములో కాపిటల్ మార్కెట్టుయొక్కయు అంతర్యోగ్యత ఆర్థికావసరములకు తగు సహాయము చేయుట యేయగుటవలన, కార్పొరేషనులు కూడా ఆర్థికాభివృద్ధికి తగువిధంగా సహాయము చేయుచున్నందుకు తృప్తిపొందవలసియున్నది. ఈ విధముగా కమర్షియల్ బ్యాంకులు, కార్పొరేషనులు సమానస్థాయిలో, సంఘీభావముతో పనిచేయవలెననియు, దేశ పారిశ్రామికాభివృద్ధికి, దేశ ఆర్థికాభివృద్ధికి తమ తమ పాత్రలను పరిపూర్ణరీతిగా నిర్వహింపవలెననియు నా లక్ష్యమైయున్నది.

మన రాష్ట్రప్రభుత్వము, ఒక పారిశ్రామికాభివృద్ధి సంఘమును యేర్పరుచవలెనని యోచిస్తున్నారు. పారిశ్రామిక యూనిట్లు, ప్రణాళికలు, స్థాపన, నిర్వహణ వ్యవహారములను చూచుకొనగ ఉద్దేశింపబడినది. లఘు పరిశ్రమల అభివృద్ధికై మరొక సంఘమును కూడా స్థాపింపవలచియున్నారు. ఈ సంఘము తన వివిధ కార్యక్రమములకు తోడు, యీ లఘు పరిశ్రమలు, ప్రభుత్వ కంట్రాక్టులు పొందుటకు, ఎగుమతి వసతులతో సహా కూడిన మార్కెటింగు సహాయము, బాయిదాపద్ధతిలో చెల్లించుటకువీలుగా యంత్రపరికరములు యంత్రపుపనిముట్లు సరఫరా చేయుట వగైరా పనులు చేయగలదు. ఈ సంఘములు స్థాపించినదొడలే రాష్ట్రములో పారిశ్రామిక పురోగతులు బలపడగలవు. మన కార్పొరేషన్ ఇతర యేజెన్సీలతో కలిసి, పారిశ్రామిక సంస్థలకు ఆర్థిక సహాయము చేయుటలో తన బాధ్యత నిర్వహించగలదు.

ఈ సందర్భములో, కార్పొరేషన్ కార్యక్రమ ఫలితములు పరిశీలనవలన, గత యేడాది రు. 6,15,407 లాభములుగా గా యీ యేడాది రు. 6,95,107 లాభము వచ్చి, కార్పొరేషన్ లాభాలు పెరిగినవని మనకు స్పష్టపరుచుచున్నవి. డివిడెండ్ల చెల్లింపుకు అవసరమైన ప్రభుత్వ గ్రాంటు గత యేడాది రు. 2,21,593 కంటే కొంతవరకు తగ్గి, రు. 2,10,000 లై యున్నది. కార్పొరేషన్ ప్రస్తుతపు రీజర్వు నిధి రు. 2,86,800 రాష్ట్రప్రభుత్వమునుండి రిప్యూ అగుచున్న యేడాది మొత్తముతో చేరి, పొందిన గ్రాంటు మొత్తము రు. 14,18,700 ఋణములు యిచ్చుటవలన రాగల వడ్డీన్ని, పెట్టుబడులపై చెల్లించవలసిన డివిడెండులకున్ను — కార్పొరేషన్ మనుగడకు అత్యంత ప్రధానమైన యీ కార్యక్రమములోగల లేదాలు మిక్కిలిస్వల్పముగా నున్నందునను, లాభార్జనవలన చెల్లించవలసిన పన్నులు అధికంగా వుంటూన్నందునను యీ సంస్థను స్వయంపోషక సంస్థగా రూపొందించుట కష్టతరమగుచున్నది. కార్పొరేషన్ మంజూరుచేయు ఋణముల మొత్తము పెరుగువరకు, యీ అసంతృప్తికరమైన స్థితి తొలగిపోదు. 1959 జూలై నెలలో హైదరాబాదునందు రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా వారి యాజమాన్యమున జరిగిన సెమినార్ నందు మన దేశములోని లఘు పరిశ్రమలకు ధనసహాయము చేయవలసిన విధానము ముఖ్యంగా చర్చింపబడినది. ఆ ప్రస్తావనలో స్టేట్ ఫైనాన్సు కార్పొరేషన్ పనిచేయు విధముకూడా చర్చకు వచ్చినది. పంచవర్ష ప్రణాళికలలో వివరించిన పారిశ్రామికాభివృద్ధి

# శ్రీదారంగం

# ఫ్రేజర్ పై కృష్ణన్ ఘన విజయం

## స్వీడిష్ ఫైనల్‌కు రాక

బాస్టాడ్ (స్వీడన్), జులై 10: ప్రస్తుతపు వింబుల్డన్ ఛాంపియన్ శ్రీ నీల్ ఫ్రేజర్‌ను (ఆస్ట్రేలియా) భారత ఆటగాడు, ఆసియా ఛాంపియన్ శ్రీ రామనాథన్ కృష్ణన్ 6-3, 1-6, 6-1, 3-6, 6-4 గేముల తేడాతో ఓడించి స్వీడిష్ అంతర్జాతీయ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల ఫైనలులో అడుగుపెట్టాడు. నిన్నటి వింబుల్డన్ పోటీల సెమిఫైనలులో కృష్ణన్ ఫ్రేజర్ ధాటికి ఇట్టే లొంగిపోయిన విషయం పాఠకులకు విదితమే.

వింబుల్డన్‌కు ముందు ఒకసారి శ్రీ ఫ్రేజర్‌ను శ్రీ కృష్ణన్ ఓడించి వున్నారు.

నేడే ఇంకొక సెమిఫైనలులో బలిష్ఠ ఆటగాడు ఎల్. అయాలా స్వీడిష్ ప్రముఖుడు శ్రీ ఎస్. జేవిడ్సన్‌పై 6-2, 6-2, 0-6, 7-5 గేములతో గెలుపొందారు.

ఇక ఫైనలు పోటీ కృష్ణన్, అయాలాకు జరగవలసి వున్నది. నిన్నటి వింబుల్డన్ పోటీలలోనే కృష్ణన్ అయాలాను ఓడించిన విషయం చదువరులకు తెలిసినదే.

నేడే జంటల పోటీలో సెమిఫైనల్సులో శ్రీ వలేమన్‌కుమార్ శ్రీమతి జకారియాస్‌లను శ్రీ టి. జోహన్సన్, శ్రీమతి గుడన్ రోసినీలను 6-4, 6-4 గేములతో ఓడించారు.

((శ్రీ కృష్ణన్)

## కాలేజి విద్యార్థికి రత్నం చెస్ ట్రోఫీ

జి. శేఖర్ ప్రజ్ఞ

మద్రాసు, జూలై 10: జి. శేఖర్ అనే మద్రాసు క్రైస్తవ కళాశాల విద్యార్థి నేడిక్కడ రత్నం స్మారక చతురంగం ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకొన్నారు.

పెన్నపురి ఆంధ్ర మహాసభ వారు నిర్వహించిన ఈ టూర్నమెంటులో శ్రీ శేఖర్ ఏడు రౌండ్లలో పాల్గొని ఆరున్నర పాయింట్లు సంపాదించి ప్రథమ స్థానం వహించారు.

దక్షిణ రైల్వేకు చెందిన శ్రీ డి. వి. వెంకటరామన్ ఆరు పాయింట్లు సంపాదించి ద్వితీయస్థానం వహించారు.

జీవితభీమా కార్పొరేషన్‌కు చెందిన శ్రీ పి. ఎస్. వైద్యనాథన్ ఐదు పాయింట్లు గెలుచుకొని మూడవస్థానం వహించారు.

మొత్తం టోర్నమెంటులో శ్రీ వెంకటరామన్ కీటమి ఎరుగడు.

## మద్రాసులో పనిచేసే పోస్టాఫీసులు

మద్రాసు, జూలై 11:

సమ్మెకాలంలో మద్రాసు నగరంలో ఈ క్రింది తపాలాశాఖలలో పని జరుగుతుంది. (బ్రాంచ్‌లలోని అనుబంధ బట్వాడా కార్యాలయాలు).

1. మద్రాసు జి.పి.ఓ. (స్టువర్ట్ బజార్ హైకోర్టు భవనాలు మున్నడే యం. జి. చౌల్ట్రీ, సాకారాపేట, బ్రాడ్వే మింట్, వాల్‌టాక్సురోడ్డు, కాళ్వాల్ మార్కెట్)
2. మౌంట్‌రోడ్డు (చింతాద్రిపేట, పుదుపేట మౌంట్ రోడ్ పోస్ట్, స్పెన్సర్ బిల్డింగ్సు, అసెంబ్లీ భవనాలు)
3. పార్కుటవున్.
4. మైలాపూర్ (రాజా అన్నామలైపురం, తేనాంపేట)
5. తిరువళిక్కేణి (పార్థసారథిఫోయిల్)
6. కోడంబాక్కం (నుంగంబాకం,)
7. కోడేపేట (పరశువాకం, మూలై)
8. ఎగ్మూరు.
9. పోర్టు సెయింట్ జార్జి
10. కీల్పాక్: (మేనాయినగర్, అమింజకర్రై)
11. పెరంబూర్: (పెరంబూర్ బారక్సు, స్ట్రాంబరోడ్డు, సరస్వతి స్వీట్)
12. రాయపురం (కలామండపం, కాళికాంబాడు)
13. రాయపేట!
14. సైదాపేట
15. సెయింట్ థామస్ మౌంట్ (విమానాశ్రయం)
16: త్యాగరాయనగర్ (పానగల్ పార్కు, వడపలని, అశ్వరావాడ్, థియోసాఫికల్ సొసైటీ)
17. అడయార్
18. వాలిపేట (కొరుక్కుపేట)
19: మద్రాసు గవర్నరు కాంపు
20. పెరంబూరు రైల్వే కాలనీ (బి. సి. ఎస్ కాలనీ, వెంకటేశ్వరపురం)
21. చేట్‌పట్

## ఎలెక్ట్రిక్ రైళ్లడ్రైవర్లు సమ్మె చేయరు

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సమ్మెలో పాల్గొనమని సబర్బన్ ఎలెక్ట్రిక్ రైళ్ల డ్రైవర్లు తోడా ఇచ్చినట్లు తెలుస్తోంది. సమ్మెకాలంలో ఎలెక్ట్రిక్ రైళ్లు మామూలుగా నడుస్తాయి.

ప్రధానమంత్రి విజ్ఞప్తిని పురస్కరించుకొని ఇంతవరకు అనిశ్చితముగా వున్న పనివారు అనేకం సమ్మెకు వ్యతిరేకముగా మారినట్లు తెలుస్తున్నది.

## లీయామిన్ రాక

ఘట్మండూ, జూలై 10:—నేపాలరాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన సందర్భంలో శ్రీ లీయామిన్ నాయకత్వాన నేపాల అధికార బృందం మొట్టమొదటి విమానంలో దిగి ఇక్కడకు వచ్చింది. రాయబారి వచ్చేవరకు శ్రీ లీయామిన్ ఛార్జి డిఎఫయిర్స్‌గా వ్యవహరిస్తారు.

## డికాథ్లన్‌లో కొత్త ప్రమాణం

యూజిన్ (ఒరిగాన్) జూలై 10: ఆలా ఆడుగుల మూడు అంగుళాల ఎత్తుగల అమెరికన్ ఎథిట్ ఆర్. జాన్సన్ 24 గంటల్లో యిక్కడ పదిరాశుల వ్యాయామక్రీడలలో (డికాథ్లన్) మొత్తం 8688 పాయింట్లు సంపాదించి ప్రపంచం మొత్తానికి కొత్త ప్రమాణం సాధించారు.

ఇంతవరకు ప్రపంచం ప్రమాణం-నిరుడు వి. పుజ్నెట్సోవ్ అనే రష్యన్ స్థాపించినది-8557 పాయింట్లు.

## బెంగుళూరు జట్లు విజయం

బెంగుళూరు, జూలై 10: మద్రాసు బెంగుళూరులకు జూనియర్‌లకు సీనియర్‌లకు తిరిగి జరిగిన అంతర సంఘ పోటీలు రెండింటిలోను బెంగుళూరు గెలుపొందింది.

స్థానిక ఫుట్‌బాల్ స్టేడియమ్‌లో జరిగిన ఈపోటీలలో జూనియర్‌ల మ్యాచీలో బెంగుళూరు మద్రాసును 8-0 గోలులతో ఓడించగా సీనియర్‌ల మ్యాచీలో బెంగుళూరు మద్రాసుపై 4-0 గోలులతో గెలుపొందింది.

ఈరెండు జట్లకు క్రిందటి ఆదివారం నాడు మద్రాసులో పోటీలు జరిగినవి. అప్పుడు జూనియర్‌ల పోటీ చేరి ఒక గోలుతో "డ్రా" అయినది. సీనియర్‌ల పోటీలో బెంగుళూరు 1-0 గోలుతో గెలుపొందింది.

# భారత హాకీ విజయ పతాక పేరునిలపాలి: నెహ్రూ ఉద్బోధ

## ఒలింపిక్ ఆటగాళ్లతో ప్రధాని ముచ్చట

న్యూఢిల్లీ, జూలై 10: 1928 నుంచి ప్రపంచం ఒలింపిక్ హాకీ ఛాంపియనులైన భారత బృందం తిరిగి విజయాలు సాధించి భారత క్రీడా పతాకను కీర్తి గగనంలో విజయవిహారం చెయ్యనివ్వవలెనని ప్రధాని నెహ్రూ నేడు ప్రపంచం ఒలింపిక్ పోటీలకు ఎన్నికైన భారత హాకీ ఆటగాళ్ళను ఉద్బోధించి ఉత్సాహపరిచారు.

త్రివర్ణలో మూడు వారాలపాటు శిక్షణపొందిన 21 మంది సభ్యులకల భారత హాకీజట్టు నేడిక్కడకు వచ్చింది. విదేశాంగశాఖ కార్యాలయంలో ప్రధాని నెహ్రూను వారు కలుసుకొన్నారు.

శ్రీ నెహ్రూ హాకీ ఆటగాళ్ళతో 30 నిమిషాలసేపు ముచ్చటించి, ఉత్సాహపరచి, స్థైర్యంచెప్పి, విజయోధక అని దీవించారు.

అంతర్జాతీయ హాకీ సంబంధించిన అనేక విషయాలను ప్రధాని ఆడిగి తెలుసుకొన్నారు.

శ్రీ నెహ్రూ ప్రశ్నలకు హాకీ అధికారులు చెప్పిన సమాధానాలిని:

ప్రశ్న: వీరు జట్టుగా ఎంతకాలం నుంచి కలసి ఆడుతున్నారు.

జవాబు: మూడు వారాలనుంచి.

ప్రశ్న: పూర్వపు ఒలింపిక్స్‌లో అనుభవంకలవారు ఇందులోఉన్నారా?

జ: నలుగురున్నారు. జట్టు నాయకుడు శ్రీ క్లాడియస్ ఇంతవరకు మూడు ఒలింపిక్స్‌లో పాల్గొనివున్నారు. 1958 లో ఆసియా క్రీడోత్సవం జరిగి ఆసియా ఛాంపియన్‌షిప్‌ను పాకిస్తాన్‌కు పోగొట్టుకొన్న మీరటల, వీరిలో తొమ్మిదిమందికి ఎప్పుడూ కలసి ఆడుతున్నారు. పెద్ద పెద్ద విదేశజట్లకు ఎదురునిలచి వీరు ఆడినారు. రేపటి మన టీములో వీరే ముఖ్యులు.

ప్ర: కారణము గట్టిపోటీ ఏర్పాటు అనుకుంటే వుంది?

జ: పాకిస్తాన్, బెల్జియమ్, పశ్చిమ జర్మనీ, హాలెండు, ఇంగ్లండు.

## "డ్రా"తో విశేషం

రేపు ఒలింపిక్ పోటీలలో పైనలుకు ముందే భారత, పాకిస్తాన్‌లు పోటీచేసే విధంగా "డ్రా" నిర్ణయమైనదని హాకీ అధికారులు చెప్పారు. భారత్, పాకిస్తాన్‌లలో ఒకటి ఫైనల్‌కువచ్చే పక్షంలో యూరోపియన్ జేశంతో ఫైనలులో పోటీచేసే రీతిగా "డ్రా" నిర్ణయమైనదని వెల్లడించారు.

## శాకాహారులు

ప్ర: ఆటగాళ్ళకు ప్రత్యేక ఆహారం ఏమిటి?

జ: రోజూ 8880 కాలరీల ఆహారం యిస్తారు. ఆటగాళ్ళలో ఇద్దరు మాత్రం శాకాహారులు.

ప్ర: హాకీ క్రీడా కారులకు సగటు బరువు ఎంత?

జ: 140 పౌనులు.

పిమ్మట శ్రీ నెహ్రూ హాకీ ఆటగాళ్ళను ఏ సందర్భంలోను అధైర్యపడవలదని, న్యూచి అనుభవం ఎంతగడిస్తే అంతగా తగ్గుతుందని చెప్పారు.

హాకీ జట్టుతోపాటు హాకీ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అశ్వినికుమార్ మేనేజర్ శ్రీ బి. ఎల్. సుప్ప, శిక్షకుడు శ్రీ కిషన్‌లాల్ కూడా ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.



విశాఖపట్టణంలో శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ఈమధ్య ఆనాథశరణాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. సుహృత్సంఘమహాధికారి శ్రీమతి ఎస్. వసంతాదేవి, శ్రీ కె.వి.టి. విశ్వనాథం ప్రభృతులు పాల్గొన్నారు.

## విమానాశ్రయంలో ఏర్పాట్లు

మద్రాసు, జూలై 11:

వాతావరణ పరిశీలన కార్యాలయం ఉద్యోగుల సహకారంతో మద్రాసు విమానాశ్రయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరుగుతున్నాయి. సమ్మె కాలంలో రాడారు పని చేస్తుంది. ఉద్యోగుల సహాయంతో విమానాలకు వాతావరణ సూచనను అందజేస్తారు.

చాలా మార్గాలలో విమానాలను యథాప్రకారం నడుపవచ్చునని పౌర విమాన శాఖవారు నమ్మకముగా వున్నారు. అవసరమైతే చిన్న మార్గాలలో విమానాల నడకను ఆపివేయవచ్చును.

సమ్మెచేస్తే వచ్చే ఫలితాలను గూర్చి హెచ్చరిస్తూ రైల్వే అధికారులు తమ ఉద్యోగులకు కరపత్రాలను పంచిపెట్టారు. సమ్మెచేస్తే రైల్వే ఉద్యోగి ఖయిదు, జులాన్నా శిక్షకు పాత్రులవుతారని అందులో వుంది.

సమ్మెకాలంలో లెవెల్ క్రాసింగుల వద్ద కాపలా నుసుమ్యులువుండరు గనుక రైళ్ళ రాకపోకలను గమనించి మరీ దాటుతూ వుండాలని జనమునకు రైల్వే అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఆకాశవాణి

తెలుగులో వార్తలు — ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7,
ఆంగ్లంలో వార్తలు — ఉ॥ 8; మ॥ 1-30; రా॥ 9]

బుధవారం, జూలై 13:

### హైదరాబాద్-ఎ

405.4 మీటర్లు

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని 7-5 వి. బి. కనకదుర్గ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ.

మ॥ 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం 1-40 లయ విన్యాసం 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉర్దూ వా. 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, 3-45 ఉన్నత పాఠశాలలకు.

సా॥ 6-00 సాయంక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 ఉస్మానియా కార్యక్రమము 7-5 అదాస్ ప్రధాన్ 7-30 రేడియో వారావాహిని 7-40 విరామము సంగీతము 7-45 క్రీడారంగం సమీక్ష (ఉర్దూ) 8-00 బిలరి 8-30 వి. సరస్వతి 7-45 ఆంగ్లప్రసంగం 8-55 విరామము సంగీత 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ నుండి రిలే 9-30 జి. ఎస్. ఖాన్: సారంగి 10-00 భీమసేనజోషీ ఖయాల్ 10-30 వాతావరణ సూచన.

### హైదరాబాద్-(బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ బలె.

(30-86మీటర్లు)

మ॥ 12-30 ఏ బలె 2-40 కర్ణాటక సంగీతగోష్ఠి రణసూచన 3-45 ఎ బలె.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ బలె 9-00 ఆంగ్ల వా. 9-15 వి.సరస్వతి: వీణ 9-30 ఎ బలె 10-30 ప్రసార సమాప్తి.

### విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-40 (హైదరాబాద్ నుండి రిలే) 7-15 హైదరాబాద్ బలె 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మిక కార్యక్రమము 1. (హైదరాబాద్ నుండి రిలే) 1-30 కోటిపల్లి ప్రకాశరావు: వయొలిన్ 2. వాతావరణ సూచన, 3-30 క్లారినెట్: నిలయ విద్వాంసుడు 3-45 (హైదరాబాద్ నుండి రిలే) 4-15 వాతావరణ సూచన.

సా॥ 6. స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియో వారావాహిని 7-40 లలిత సంగీతం: ఎస్. ఎస్. రాజరత్నం 8. మద్రాస్ వి. బలె 8-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము 9-15 లలితసంగీతం: 9-30ఢిల్లీ నుండిబలె 9-50 విరామ వాద్య సంగీతం 10. కోటిపల్లి ప్రకాశరావు: వయొలిన్ 10-30 ప్రసార సమాప్తి.

### మద్రాస్ (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-15 క. వా. 7-30 సి. ఎస్. కృష్ణఅయ్యర్ 8 మధురగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1 (తిరుచ్చినుండిరిలే) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీత మంజరి 2 క. వా, 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళము) 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 ఎమ్. సభాపతి అయ్యర్ వీణ 6-05 ప్రాంతీయ కెయిదిగల్ 6-15 (తిరుచ్చినుండి రిలే) 7-15 క. వా. 7-30 రాజ్య ముస్లిం ట్రం ప్రసంగము (తమిళము) 7-45 తిరుచ్చి బలె 8 ఎస్. వి. రామా, శారద 8-30 బి బలె 9 మైథిలీ శ్రీనివాసన్ 9-30 అపూర్వ కీర్తనలు 9-45 టి. అల్లాపురై నాదస్వరం 10-30 ప్రసారసమాప్తి.

### మద్రాస్ (బి)

(211.3,41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ బలె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ బలె 8 ఆం వా.

(41.32,31.28 మీటర్లు)

మ॥ 12 కార్మిక కార్యక్రమము (తమిళం) 12-30 ఎ బలె 1 కదంబం 1-30 ఆం వా. 1-40 గీతమంజరి 1-50 తె వా 2 మధురగీతం 2-10 ఎ బలె.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 సాయిక ప్రకటనలు 6 ఆం వా 6-05 ఎ బలె 6-15 కార్యక్రమ వివరణ 6-20 కదంబం 7 తె వా. 7-15 బృందగానం 7-30 సంగీత మాల 7-45 ప్రసంగం జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి 8 కలకండ ఖరీదెంత నాటిక 8-30 కాంచిపురం శ్రీ. నాగశయనం 9 ఆం వా 9-15 మద్రాసు విశేషాలు 9-25 వాద్యసంగీతము 9-30 ఢిల్లీ నుంచి రిలే 9-50 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

# మార్కెట్ ధరలు

## హైదరాబాదు బంగారు మార్కెట్

హైదరాబాదు, జూలై 11: శ్రీ పసుపుల రాఘవులు గారి చంద్రయ్య, పండి బంగారంవర్తకులు, సిద్దియాంబర్ బజార్, హైదరాబాదు. ఫోన్ నెంబరు 4890.

| | |
|---|---|
| 1. బంగారం | 129.00 |
| 2. ఆభరణాలు | 129.25 |
| 3. వరహము | 87.00 |
| 4. వెండి | 216.00 |
| 5. చిల్లర తులం | 2.19 |

మహాంకాళి జాతర కారణంగా ధాన్యం మార్కెట్ నేడు మూసివేశారు.

## మద్రాసు

మద్రాసు, జూలై 11:

| | |
|---|---|
| నవరసు (చిల్లరధర) రు | 87-8-0 |
| మైసూరుబంగారం రు. | 131-12-0 |
| మూసా బంగారం రు. | 129-14-0 |
| వెండి దిమ్మెలు ర

# నిషేధాజ్ఞ ధిక్కరిస్తూ సమ్మె చేయాలని కేంద్ర సిబ్బంది నిర్ణయం

## రాజీప్రతిపాదనలకు కార్యాచరణ సమితి స్థాయీ సంఘం తిరస్కృతి

### సమ్మె సందర్భంగా అనేక అరెస్టులు

(రేపటి తరువాయి)

దేశారు.

ఇళ్ళకు వెళ్లడం కష్టంగా ఉండే పక్షంలో ప్రభుత్వ కార్యాలయాలలో ఉండిపోవడానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర ఉద్యోగ లందరికీ తెలియజేశారు. ఆఫీసులలోనే ఉండ వలసిన స్టేభోజనానికి రోజు 2/- అల వెన్సు ఇస్తారు. లేకపోతే అన్నంవండి పెట్టి చేస్తారు.

ప్రాంతీయ సైన్యంలో సభ్యులుగా వున్న తంతి తపాలా రైల్వే కార్యాలయోద్యోగులను పనిలోకి రావలసిందిగా కోరేశారు.

### జబ్బుల్పూరులో 115 మంది అరెస్టులు

సమ్మె నివారణకు ఢిల్లీ సర్పలు భయంచలేదని తెలియడం తోనే, ఈ ఉదయం జబ్బుల్పూరు పోలీసులు, 115 మందిని అరెస్టు చేశారు. ముందు జాగ్రత్త కోసం ఈ అరెస్టులుజరిగాయి.

నగరంలో ఉన్న కీలక స్థావరాలన్నింటిలోనూ పోలీసు కాపలా పెట్టారు నగరంలోని రైల్వే ఉద్యోగులలో నూటికి 40 మంది సమ్మెలోచేరవచ్చునని తెలుస్తోంది.

### ఆంగ్లో ఇండియనులకు విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 9: ఆంగ్లో ఇండియనుల సంఘం రాష్ట్రశాఖ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆంగ్లో ఇండియన్ ప్రతినిధి శ్రీ కె. టి. పెట్నాండెజ్ సమ్మెలో చేరకుండా భారత ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ఆంగ్లో ఇండియనులకు విజ్ఞప్తి చేశారు.

### అస్సాం, మణిపూర్ ప్రాంతాలు మినహా దేశమంతటా 11 అర్ధరాత్రినుంచీ పని బంద్

న్యూఢిల్లీ, జూలై 11: ఇవ్వాళ అర్ధరాత్రి 12 గంటలకు ప్రారంభం కావలసివున్న కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సమ్మెను నివారించడానికి జరిగిన ప్రయత్నాలు విఫలమయాయి.

ఇదివరలో నిర్ణయించుకొన్న ప్రకారం సమ్మె జరపటానికి సిబ్బంది సమష్టి కార్యాచరణసమితి తాలూకు స్థాయిసంఘం గత రాత్రి నిశ్చయించింది.

ఈ సమ్మె విషయంలో ప్రభుత్వానికీ, సిబ్బంది నాయకులకూ మధ్య రాజీ కుదర్చటానికి పూనుకొన్న పార్లమెంటు సభ్యుడు శ్రీ ఫిరోజ్ గాంధి మూడు అంశాలతో కూడిన ఒక ప్రతిపాదన చేశారు. అందులో కరువు భత్యానికి సంబంధించిన దానిని సిబ్బంది నాయకులు తిరస్కరించారు. దానితో రాజీ ప్రయత్నం భగ్నమైంది.

సిబ్బందితరఫున స్థాయి సంఘం సభ్యుడు శ్రీ ఎస్. ఎం. జోషీ నిన్న రోజల్లా శ్రీ ఫిరోజ్ గాంధితో చర్చలు జరిపారు. శ్రీ గాంధి ప్రధాన మంత్రితోనూ, దేశీయాంగ, కార్మికమంత్రులతోనూ సంప్రతిస్తూనే ఈచర్చలు సాగించారు.

శ్రీ గాంధి రాజీ పరిష్కారానికి చేసిన ప్రతిపాదన ఈవిధంగా వుంది:

(1) కనీసవేతనం 125 రూపాయలు వుండాలన్న 15 వ భారత కార్మికమహాసభ సిఫార్సు క్రమేణా ఆచరణలోకి వచ్చేటట్లు చేయటానికి ప్రభుత్వం అంగీకరించటం.

(2) వేతన నిర్ణయసంఘం సూచించినట్లు జీవనవ్యయసూచి 115 పు పైన 12 నెలలో సగటున 10 పాయింట్లు పెరిగితే అందులో కనీసం 5 పాయింట్లవరకైనా కరువుభత్యాన్ని పెంచటానికి ప్రభుత్వం అంగీకరించటం; ఈ విషయంలో ప్రభుత్వంచేసే మార్పు సిబ్బందికి అంగీకారయోగ్యం కాకపోతే దానిని మధ్యవర్తి పరిష్కారానికి నివేదించటం.

(3) వేతన నిర్ణయసంఘం నిర్ణయించిన స్కేళ్ళను అమలు జరపటంవల్ల గత సంవత్సరం మొదటి 6 మాసాలలో పెరిగిన జీతాల తాలూకు బకాయిలను నిర్దిష్టమైన నెలవారీ వాయిదాలలో సిబ్బందికి చెల్లించటం.

ఈ మూడు అంశాల ప్రతిపాదనచర్చలలో తుట్టతుదకు వచ్చిందని తెలిసింది. అంతకుముందు ఉభయులూ అనేక ప్రతిపాదనలను చర్చించారట. ఆఖరుకు వచ్చిన ఈ ప్రతిపాదనలో 2-వ అంశం సిబ్బంది నాయకులకు సమ్మతం కాలేదట. వారు జీవన వ్యయసూచిలో ఎంత పెరుగుదలవుంటే అంతమేరకు కరువు భత్యాన్ని పెంచాలని కోరినట్లు తెలిసింది. అందువల్ల మిగతా అంశాలు అంగీకార యోగ్యమైనా వారీప్రతిపాదనను తిరస్కరించారట.

### స్థాయిసంఘం తీర్మానం

శ్రీ గాంధితో శ్రీ జోషీచర్చలు ముగిసినతర్వాత స్థాయీసంఘం సమావేశమై ఈ దిగువతీర్మానం చేసింది: సమష్టి కార్యాచరణ సమితి తాలూకు స్థాయి సంఘం పరిస్థితిని సమీక్షించేందుకు 9, 10 తేదీలలో సమావేశమైంది. వివిధ ప్రదేశాలలో సమ్మెకు సిబ్బంది సంసిద్ధతను గురించి తాజాని వేదికలనువిని, ఆర్డినెన్సు జారీఅయినాకూడా సిబ్బంది నిబ్బరాన్ని కోల్పోకుండా దృఢనిశ్చయంతోవున్నట్లు తెలుసుకొని తృప్తి చెందింది.

సంప్రతింపులద్వారా పరిష్కారానికి వచ్చిన ప్రతిపాదనలన్నీ తిరస్కరించినతర్వాత ప్రభుత్వం, న్యాయశాస్త్రరీత్యా సక్రమమైనవిగా కనిపించే అయినప్పటికీ, రాజ్యాంగచట్టం వుద్దేశాలకు విరుద్ధమైన అధికారాలను చేపట్టటం చాలా తీవ్రమైన విషయమని ఈ సంఘం భావిస్తున్నది.

సమరస పరిష్కారం సదర్చటానికి ప్రయత్నించిన మిత్రులకు కృతజ్ఞతా పూర్వకమైన ధన్యవాదాలు తెలుపుతూ వారి ప్రయత్నాలు ఫలించనందుకు ఈ సంఘం విచారం వెల్లడిస్తున్నది.

సమష్టికార్యాచరణ సంఘం నిర్ణయించిన ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులంతా జూలై 11-వ తేదీ అర్ధరాత్రి సమ్మె ప్రారంభిస్తారని ఈ సంఘం విశ్వసిస్తున్నది. ఏ విధమైన క్షోభకూడవచ్చినా ఉద్యోగులంతా శాంతంగా అహింసామార్గాన్ని అనుసరించాలని ఈ సంఘం అర్థిస్తున్నది.

సమ్మెవల్ల కలిగే అసౌకర్యానికి క్షమించి, సానుభూతి చూపవలసిందిగా ప్రజలను ఈ సంఘం చేతులు జోడించి ప్రార్థిస్తున్నది.

అస్సాంలో కొన్ని సైనిక దళాలు ఈవరకే వున్నవి.

విషమపరిస్థితి ఏర్పడేపక్షంలో సైనికులు పౌరఅధికారులకు సహాయపడతారు.

### గౌహతిలో తిరిగి కల్లోలం: పెక్కుచోట్ల కర్ఫ్యూ

#### ప్రయాణీకుల దోపిడీ

కలకత్తా, జూలై 11: గౌహతిలో కొన్ని చోటలలో తొమ్మిదవ తేదీ రాత్రి తిరిగి పెద్దపెట్టున అల్లరులు జరిగినట్లు అస్సాంనుంచి నిన్న ఇక్కడకువచ్చిన బెంగాలు ప్రయాణీకులు చెప్పారు.

గౌహతిలో ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ ఆఫీసుకువచ్చిన చాలామందిప్రయాణీకులపై గూండాలు దౌర్జన్యం జరిపారట. సాయుధ గస్తీదళంవారువచ్చి బాధితులను రక్షించారు.

విమానంలో వచ్చిన ఒకరు తనను గూండాలు దోచుకొన్నారని ఒక విమానికదళాధ్యక్షుడి దగ్గిర ఫిర్యాదు చేశారు.

పెక్కు పట్టణాలలో రాత్రివేళల కర్ఫ్యూ అమలులో వుంది. నిన్న జోర్హాట్ లోకూడా కర్ఫ్యూ అమలు పరచారు.

### కృష్ణమీనన్ తిరిగిరాక

న్యూఢిల్లీ, జూలై 11: భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గౌహతి నుంచి గతరాత్రి ఇక్కడకుతిరిగివచ్చారు.

అస్సాం రాజధానిలో తాజా పరిస్థితిని ఆయన చూచివచ్చారు.

### రాయ్‌తు శ్రీ నగేష్ అభయం

కలకత్తా, జూలై 10: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ నేడు అస్సాం గవర్నర్ జనరల్ శ్రీ నగేష్‌తో అస్సాంలో భాషాసమస్య తెచ్చిపెట్టిన విపరిణామాల గురించి, తాజాస్థితిగురించి చర్చించారు.

అస్సాంలో అనేక ప్రాంతాలలో పరిస్థితి మెరుగుమీద అభివృద్ధి కలిందని శ్రీ నగేష్ చెప్పినట్లు తెలుస్తున్నది.

ఉత్తర బెంగాల్ లోని జల్పాయిగురి, అలిపూర్, సిలిగురి ప్రాంతంలో నిన్న అల్లరులు జరిగినట్లు వార్తలేమీ రాలేదు. ఆ ప్రాంతాలలో లాగడ జరిగిన అల్లరుల సంబంధంలో 23 మందిని అరెస్టుచేశారు. పోలీసు కాల్పులలో నేమి, దుండగుల దౌర్జన్యాలలో నేమి ఏడుగురు మరణించారు.

శాంతి, సుహృద్భావాలు కాపాడవలసిందని సమస్త ప్రజలకు, ముఖ్యంగా కాంగ్రెసువారికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి చేసినట్లు షిల్లాంగ్ నుంచి వార్త చేరింది.

### శ్రీ దేశాయి కైరో పర్యటన

కైరో, జూలై 10: భారత ఆర్థిక మంత్రి శ్రీ దేశాయి ఇక్కడికి 150 కిలోమీటర్ల దూరంలోవున్న కర్ఫుఎల్ దవార్‌కు నేడు వెళ్లారు. అక్కడపత్తి, రేయాన్ మిల్లులు దర్శించారు.

భారత్ ఎక్సు పతిజిప్టియన్ ప్రతినిధి కొనుగోలుచేసే అవకాశాల విషయమై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధికారులు దేశాయితో చర్చించారు. వారి ప్రతిపాదనలనుగూడా శ్రీ దేశాయికి విశదపరిచారు. తరువాత శ్రీ దేశాయి అలెగ్జాండ్రియాకు కారులో వెళ్ళారు. సాయంత్రము భారత రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూతో శ్రీ దేశాయి గౌరవార్థమై జరిగే సన్మానసభకు హాజరయ్యేందుకు కైరోకు తిరిగివస్తారు.

### ఎగుమతుల ద్వారా ఎన్నడూ లేనంత ఆర్జన

#### 1959-60 లో పరిస్థితి సమీక్ష

న్యూఢిల్లీ, జూలై 10: 1959-60 లో ఎగుమతులద్వారా భారతదేశం ఆర్జించిన మొత్తం మునుపెన్నడూ—1951-52 మినహా—ఆర్జించి ఉండలేదు. ఈ ఆర్థికసంవత్సరంలో రు 641 కోట్లు ఆర్జించింది. అంటే నిరుటికంటె రు 83 కోట్లు, లేదా 15 శాతం అధికం.

ఈ ఆర్జించిన మొత్తంలో అధిక భాగం మిల్లు వస్త్రాలు, అల్లు, ఖనిజాలు, లోహాలు, సుగంధద్రవ్యాలు, ద్వారా వచ్చినది. ఇంజనీరింగు సరుకుల ఎగుమతిలో అభివృద్ధి కనిపించింది. ఇవి బ్రిటన్, అమెరికాలకుకూడా ఎగుమతి అవుతున్నాయి.

నూనెలు, రసాయనాలు, మందులు, చేతివస్తువులు, ప్లాస్టిక్ సామానులు, క్రీడా పరికరాలు,ఎగుమతి తృప్తికరంగా వున్నవి. కాని కాఫీ, టీ, పంచదారా, పట్టువస్త్రాలు, ప్రత్తి, ఎగుమతి పడిపోయింది. ఇందుకు కారణం జేలోలో పిటికి గిరాకీ భాగా పెరిగివుండాలి. లేదా విదేశాల పోటీ భాగా తగిలి వుండాలి.

1958-59 లో 560 మిలియన్ల గజాల మిల్లువస్త్రం ఎగుమతికాగా 1959-60 లో 841 మిలియన్ గజాలు ఎగుమతి అయింది. చేనేతవస్త్రాల ఎగుమతికూడా కొద్దిగా పెరిగింది. అంటే మొత్తం రు 17 కోట్ల విలువగల వస్త్రం నిరుటికంటె అదనంగా ఎగుమతిఅయింది.

1958-59 లో 479 మిలియన్ల పౌన్లు రేయాను ఎగుమతిఅయితే 59-60 లో 477 మిలియన్ల పౌన్లుమాత్రమే ఎగుమతి అయింది.

ఖనిజాలు, లోహాల ఎగుమతి నిరుటికంటె రు. 8 కోట్లు పెరిగింది. ఇనుము, మైకా, ఖనిజాల వల్లనే ఈ పెరుగుదల సంభవించింది. అయితే మాంగనీసు ఖనిజం రు. 2 కోట్లు తగ్గింది. రష్యా, అమెరికా, బ్రెజిల్, దేశాల పోటీ ఇందుకు కారణం. ఇంజనీరింగు సరుకుల ఎగుమతి భాగా పెరిగింది. ఉదా: సైకిళ్ల ఎగుమతి మొదటి సారిగా వ్యాపార ఫక్కీలో సాగింది. యంత్రాల ఎగుమతి 1958-59 లో రు. 15 లక్షలుకాగా, 59-60 లో రు. 287 లక్షలయింది. కట్టు యంత్రాల సంగతి గమనించ తగ్గది. నిరుడు రు. 10 లక్షల విలువకు ఎగుమతి చేస్తే ఈ ఏడు రు. 29 లక్షలకు పెరిగింది. విద్యుచ్ఛక్తి పంకాలు రు. 84 లక్షలనుంచి రు. 59 లక్షలకు పెరిగాయి. సైకిళ్లు రు. 1 లక్ష లోపునుంచి రు. 11 లక్షలకు పెరిగాయి.

ఇదివరకు వలెనే బ్రిటన్, అమెరికాలే, మన వస్తువులు విశేషంగా కొంటున్నవి. ఈ రెంటికీ 1959 లో రు. 172 కోట్ల 17 లక్షలు, రు. 95 కోట్ల 41 లక్షలు, విలువగల సరుకులు ఎగుమతి అయ్యాయి. రష్యా, తదితర కమ్యూనిస్టు రాజ్యాలకు కొద్ది కోట్లనుంచి రు 45 కోట్లకు పెరిగాయి. బర్మా, శ్రీలంక, జపాను, సుడాన్‌లకు కూడా పెరిగాయి. ఒక్క ఆసియా దేశాలకే రు 127 కోట్ల 6 లక్షల ఎగుమతి అయ్యాయి.

రష్యాకు వచ్చే కొద్ది సంవత్సరాల లోను ఎగుమతులు ఇంకా పెరుగుతాయి. ఎందుకంటే ద్వితీయ ప్రణాళికా కాలంలో మనకు అనేక రూపాలగా అప్పు ఇచ్చింది.

మన సరుకులను దిగుమతి చేసుకునే వారిలో ముఖ్యులు: ఆస్ట్రేలియా—రు. 19.16 కోట్లు; కెనడా—రు 15.15 కోట్లు; శ్రీలంక—రు 22.28 కోట్లు; జపాను—రు 84.33 కోట్లు; పశ్చిమ జర్మనీ—రు 19.61 కోట్లు.

### పరిపత్తు అధ్యక్షత: మూడపాటి ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

అధికారమున్నాడు. "ఈ పదవి పీఠికి ఇవ్వడంవల్ల ఆంధ్రజాతి తరపున కానుగా గౌరవించుకున్న మి. ఆంధ్రజాతి పాలిస్తున్న విజయయాత్రలో ఈ గౌరవ అధ్యక్షులంగా వారు పక్షపాత రహితముగా వర్తించి కార్యక్రమాలను నిర్వహించగలరు. పెద్దలసభ కార్యక్రమాలు ఆటంకరహితముగా, ప్రశాంతముగా నిర్వహించాలారతో పేరు వారు సంపాదించారు. వారి పండిత అనుభవం వల్లని హృదయం, నిష్పాక్షిక వర్తనము వల్ల ఆంధ్రజాతి ప్రజాస్వామ్య స్వరూపాన్ని మరింత తేజోవంతముగా నిర్వహించుటకు పోగలరని అభిప్రాయపడుతున్నాము. పక్షపాతాలపాటు అట్టి జాయకుని సేవను మాకు అర్పణము చేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము."

శ్రీ త్రిపురాన రాఘవదాసు (స్వతంత్ర) శ్రీ మూడపాటివారు నీతి, నిజాయితీ, శీలము, సత్యప్రవర్తనము గల ఆదర్శనాయకులు అన్నారు. ముందు మంత్రి అయిన తరువాత పరిషత్ సభ్యుడైన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శాసన పరిషత్‌లో సుంత్రిగా వుంటున్నందుకు అభినందిస్తున్నామన్నారు.

### శాసనపరిషత్ అగస్త్యభాత

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (కాంగ్రెసు) ఆంధ్రులజాణి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రకురించిన తెలంగాణ పలుకులలో శ్రీ మూడపాటి వారినిగూర్చి ఆంధ్రజాతి అనుపంటున్న కాశాన్ని చక్కగా చిత్రించారన్నారు. విత్తు వేసినవాడు పండు చూడడు. పండును చూసినవాడు విత్తుసంగతిని జ్ఞాపకము చేసుకోడు. విత్తువాటి పండును అనుభవించే భాగ్యము శ్రీ మూడపాటివంటి పెద్దమనుషులకే ప్రాప్తము అయినది. మూడపాటివారు జ్ఞానవృద్ధులే గాక వయోవృద్ధులు. ఆంధ్రలో పుట్టి తెలంగాణాలో పెరిగినందున ఆంధ్ర, తెలంగాణా సమైక్యతకు వారు కృషిచేయడం సమంజసమగా వుంది. పెద్దల సభను శ్రీ గోవిందరాజులు నాయుడు మునలుగుల సభ అన్నారుగాని నేను దీనిని 'అగస్త్యభాత' అంటాను. ఈ సభకు తగిన గౌరవము ఇవ్వాలని, ఈ సభలోగూడా మంత్రి మండలిలో మార్పు ప్రాప్తి నిధ్యం ఇవ్వాలని కోరుతున్నాం".

అనంతరము సభాధ్యక్షులు శ్రీ మూడపాటి మాటుమంతరావు సభ్యుల ప్రశంసలు వారు తమఎడగల అనురాగముల్లు చేసినవేగాని అందుకు తాము అర్హులమని భావించడంలేదన్నారు.

### పేలం నోటీసు

ఆంధ్రప్రదేశ్ హైకు సర్వీసు కంపెనీస్ ట్రాన్సులర్ చట్టం ADQ 2656 లార్జ్ కాటాంట్రీ క్లబ్ మూసు లిమిటెడ్ హైకు ఆఫీసుఆవరణలో 18-7-1960 వ తేదీన 10-30 గంటలకు బహిరంగముగా పేలము చేయబడును. పేలము వస్తువులను, బండిని చూచుటకు క్రింద పేర్కొన్న ఆఫీసుగారిని విచారించవచ్చును. (సం) మి. పి. శాస్త్రి, లిక్విడేటర్ హైకు ఆఫీసు, అనంతపురము.

కాన్‌టాబ్
గర్భనిరోధక మాత్రలు
అర్హులైన తక్కువ
వైద్యుల సంప్రదింపుతో వాడాలి

### సి. పి. డబ్ల్యు. డి, మద్రాసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్త్), సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు-10 వారు భారత అధ్యక్షుని తరఫున "విశాఖపట్నం పోర్టు భాండాగారములవద్ద రెండు అదనపు భాండాగిడ్డంగులను కట్టుటకు" సి. పి. డబ్ల్యు. డి. వారిచే, ఆమోదింపబడి, అర్హతగల కంట్రాక్టర్లనుండియు, ఎం. ఇ. ఎస్. రైల్వేలు, స్టేట్ పి. డబ్ల్యు. డి వారిఆమోదము పొందియున్న కంట్రాక్టర్ల నుండియు 12-8-60 తేదీ మ॥ 3 గంటలవరకు సీలువేసిన అయిటము రేటు టెండర్లు కోరుతున్నారు. ఎస్టిమేటు విలువ రు. 2,79,496. ఎర్నెస్టు డిపాజిట్ రు. 6987. టెండర్లు ఆరోజునకు మ॥ 3.15 గంటలకు తెరవబడును. ఎర్నెస్టుడిపాజిట్టు స్టేటుబ్యాంకులో చెల్లించి పాలనా చలానా టెండరుతోజతపర్చి పంపవలెను. టెండరుఫారములు, ఫారములు కావలసిన వారు పైఅధికారి ఆఫీసునుండి అర్థపనిదినములన్నింటిలో 10-8-60 తేదీ వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటలవరకు పెట్టు 1 తేదీ రు. 15 తరువాత (తన సొమ్ము తిరుగు జాబులో చెల్లించియు, ఇతరంటాన్సు పొందిన సక్రమమైన ఒరిజినల్ రేటు డాళాల పర్చియు, పాలనా పైన తెలిపినవిధముగా టెండర్లు చెల్లించని టెండర్లు పరిగణింపబడును. DA

### దక్షిణ రైల్వే

#### నోటీసు

1960 జూలై 11 వ తేదీ అర్ధరాత్రి నుండి రైల్వే సిబ్బంది [illegible] చున్న సమ్మె జరిగే పక్షములో రైల్వేలైను పొడుగునా (ప్రధాన స్టేషనులలోనివానితో సహా) గల అనేక లెవల్ క్రాసింగులవద్ద కాపలా లేక ఉండవచ్చును. కాబట్టి ఈ లెవల్ క్రాసింగులు దాటేటప్పుడు ప్రజలు తగు జాగ్రత్తగా వుంటూ, రైళ్ళ రాకపోకలు గమనించి, క్రాసింగులు దాటవలెను. గేటు తెరిచి వుండుటదాటుటకు పోవుగాక. ప్రజలు తమస్వంత బాధ్యతపైన మాత్రమే క్రాసింగులు దాటుకొనవలెను.

చీఫ్ ఇంజనీరు.




### ఆయుధ కర్మాగారాల సిబ్బంది తన ప్రమాణాల హెచ్చింపు

## వేతనసంఘం సిఫార్సులపై కేంద్రప్రభుత్వ నిర్ణయాలు ఖరారు

న్యూఢిల్లీ, జూలై 10: ఆయుధాల కర్మాగారాలలో పారిశ్రామిక కార్మికులకు, ఇతర కార్మికులకు, నాన్ గెజిటెడ్ సిబ్బందికి, పర్యవేక్షక అధికారులకు సంబంధించినంతవరకు అనేక తరగతులవారికి జీతాల స్కేళ్ళను రక్షణ శాఖ ఖాయం చేసింది. ఈ స్కేళ్ళు శ్రీ జగన్నాథదాస్ సంఘ సిఫార్సులను అనుసరించి నిర్ణయించారు ఇవి 1959 నవంబరునుంచి అమలులోకి వచ్చినట్లు భావిస్తారు. తదనుగుణంగా లెక్కగట్టి, క్రొత్తస్కేళ్ళు వర్తింపజేస్తారు.

ఉదా: క్రొత్తస్కేలు కనీసజీతం పుష్టిలోవుంటుకుని, దానికి రెట్టగ్గట్లుగా ఇంక్రిమెంటు లెక్కగట్టి క్రొత్తస్కేలులో వుంచుతారు. అనగా, ప్రస్తుతం వున్న జీతం 10 ఇంక్రిమెంట్లు కలుపగా వచ్చిన మొత్తం అనుకుంటే (ఇప్పటి స్కేలుప్రకారం) ఆమొత్తానికి క్రొత్త స్కేలుప్రకారం రావలసినదానికీ తేడా ఎంతో చూసి, క్రొత్తస్కేలులో ఇరికిస్తారు. అయితే ఇంక్రిమెంట్లకు కనిష్ఠ నిర్ణయం వున్నది.

ప్రస్తుతం రెండులేక అంతకుమించిన స్కేళ్లస్థానే క్రొత్తస్కేలు ప్రవేశపెట్టవలసి వచ్చిన సందర్భాలలో తనువిధంగా వేతనం నిర్ణయించడానికి వీలు కలుగజేస్తున్నారు. ఇక 1959 జూలై 1 నుంచి అక్టోబరు 81 వరకుగల మధ్యకాలానికి ఏదో కొంత మొత్తాన్ని ఉద్యోగుల ప్రావిడెంటుఫండుకు కలపటంద్వారా ముట్టచెపుతారు.

ప్రస్తుత స్కేలులో గరిష్ఠస్థాయిని అందుకుని ఏడాదిగా అందులోనే వుంటున్నవారు కొన్నిచరతులకు లోబడి, క్రొత్తస్కేలుప్రకారం ఒకటో, రెండో అదనపు ఇంక్రిమెంట్లు పొందుతారు.

ఈ కర్మాగారాలలో పనినిబట్టి జీతం తీసుకునే కార్మికులకు కూడా రేట్లు పెంచారు. ఇవి ఈఏడాది నవంబరు నుంచి అమలుచేస్తారని తెలుస్తున్నది.

వేతన సంఘం సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిన పద్ధతినిబట్టి ఈక్రింది గణాలు ఉద్యోగులకు కలుగుతాయి.

(ఎ) జీతాలస్కేళ్లు జీతాల పెంపుదల ఇందులో గమనార్హమైన అంశాలు:

(1) కనీసజీతం పెరిగింది. వివిధ గేడులలో ఉద్యోగవిరమణ జీతం పెంచారు.

(2) ఇంక్రిమెంట్ల రేటు పెరిగింది.

(3) కరవుబత్తెంలో అధిక భాగం జీతంలో కలుపుతారు.

పనివారలలో ప్రస్తుతం రు 80-3-85 స్కేలులోమీదవున్న చాలామంది ఇక 70-1-95లో వుంటారు. అంటే ఈ ప్రాతిపదిక జీతానికి కరువుబత్తెం రు 10 మాత్రమే అంటే రు 15 కలుస్తున్నదన్న మాట. దానిక ఇంక్రిమెంటు రేటు అర్ధరూపాయి అయితే ఇప్పుడు రూపాయి; అంటే రెట్టింపు అయింది. మిగతావారు కూడా ఇలాగే భరం పొందుతారు. ఉదా: ప్రస్తుతం రు. 85.50+రు. 45 తెచ్చుకుంటున్నవారు రు. 85 తో ప్రారంభమవుతారు. చివరకు రు. 95 బదులు రు. 105 తో ఆగిపోతారు.

కరవుబత్తెంలో అధికభాగం జీతంలోకలిపారు. దీనివల్ల రెండు ముఖ్యమైన ప్రయోజనాలు కలుగుతాయి. ఒకటి పింఛను పెరగటం, రెండు సెలవుకాలంలో ఇప్పటికంటె ఎక్కువ జీతం రావటం.

కరవుబత్తెము ఇలా జీతంతో కలపటంవల్ల ప్రావిడెంటుఫండు మొత్తం పెరుగుతుంది. తద్విధంగా విరమణనాటికి లాభాలు చేకూరుతాయి.

ఇక ఇంటిఅద్దె: నెలకు రు.150 లోపు జీతం తెచ్చుకునే వారికి అద్దె పెరగదు. ఆవిధంగా నిబంధనలు సవరిస్తారు. ప్రభుత్వఇండ్లలో వుండనివారికి ఎక్కువ ఇంటిఅద్దె మంజూరు చేస్తారు.

ఇదేవిధంగా పెన్షనుకి చెందిన అర్హతను డివోలలోను, మెకానికల్, విద్యుచ్ఛక్తి! ఇంజనీరింగు వర్కుషాపులలోను పనిచేసేవారికి కూడా క్రొత్త స్కేళ్లు ఖాయంచేశారని తెలిసింది.

### సిదాలగండి ప్రాజెక్టు

హైదరాబాదు, జూలై 11: సిద్దాలగండి ప్రాజెక్టుక్రింద 1959-60 ఆర్థికసంవత్సరం వరకు 6 లక్షల 18 వేల రూపాయలు ఖర్చు అయినట్లు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణరాజు ఇవాళ శాసనసభలో శ్రీ రాజగోపాల నాయుడుకు చెప్పారు. ఇంతవరకు ఆయకట్టు ఏమీ అభివృద్ధి కాలేదన్నారు.

### శ్రీ శంభుప్రసాద్

హైదరాబాదు, జూలై 11: ఆంధ్ర పత్రికా సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్ నిన్న హుద్రాబాదునుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు.

### పరిపత్తు అధ్యక్షత: మూడపాటి ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

అధికారమున్నాడు. "ఈ పదవి పీఠికి ఇవ్వడంవల్ల ఆంధ్రజాతి తరపున కానుగా గౌరవించుకున్న మి. ఆంధ్రజాతి పాలిస్తున్న విజయయాత్రలో ఈ గౌరవ అధ్యక్షులంగా వారు పక్షపాత రహితముగా వర్తించి కార్యక్రమాలను నిర్వహించగలరు. పెద్దలసభ కార్యక్రమాలు ఆటంకరహితముగా, ప్రశాంతముగా నిర్వహించాలారతో పేరు వారు సంపాదించారు. వారి పండిత అనుభవం వల్లని హృదయం, నిష్పాక్షిక వర్తనము వల్ల ఆంధ్రజాతి ప్రజాస్వామ్య స్వరూపాన్ని మరింత తేజోవంతముగా నిర్వహించుటకు పోగలరని అభిప్రాయపడుతున్నాము. పక్షపాతాలపాటు అట్టి జాయకుని సేవను మాకు అర్పణము చేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము."

శ్రీ త్రిపురాన రాఘవదాసు (స్వతంత్ర) శ్రీ మూడపాటివారు నీతి, నిజాయితీ, శీలము, సత్యప్రవర్తనము గల ఆదర్శనాయకులు అన్నారు. ముందు మంత్రి అయిన తరువాత పరిషత్ సభ్యుడైన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శాసన పరిషత్‌లో సుంత్రిగా వుంటున్నందుకు అభినందిస్తున్నామన్నారు.

### శాసనపరిషత్ అగస్త్యభాత

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (కాంగ్రెసు) ఆంధ్రులజాణి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రకురించిన తెలంగాణ పలుకులలో శ్రీ మూడపాటి వారినిగూర్చి ఆంధ్రజాతి అనుపంటున్న కాశాన్ని చక్కగా చిత్రించారన్నారు. విత్తు వేసినవాడు పండు చూడడు. పండును చూసినవాడు విత్తుసంగతిని జ్ఞాపకము చేసుకోడు. విత్తువాటి పండును అనుభవించే భాగ్యము శ్రీ మూడపాటివంటి పెద్దమనుషులకే ప్రాప్తము అయినది. మూడపాటివారు జ్ఞానవృద్ధులే గాక వయోవృద్ధులు. ఆంధ్రలో పుట్టి తెలంగాణాలో పెరిగినందున ఆంధ్ర, తెలంగాణా సమైక్యతకు వారు కృషిచేయడం సమంజసమగా వుంది. పెద్దల సభను శ్రీ గోవిందరాజులు నాయుడు మునలుగుల సభ అన్నారుగాని నేను దీనిని 'అగస్త్యభాత' అంటాను. ఈ సభకు తగిన గౌరవము ఇవ్వాలని, ఈ సభలోగూడా మంత్రి మండలిలో మార్పు ప్రాప్తి నిధ్యం ఇవ్వాలని కోరుతున్నాం".

అనంతరము సభాధ్యక్షులు శ్రీ మూడపాటి మాటుమంతరావు సభ్యుల ప్రశంసలు వారు తమఎడగల అనురాగముల్లు చేసినవేగాని అందుకు తాము అర్హులమని భావించడంలేదన్నారు.

### హైదరాబాదులో ఎర్పాట్లు

హైదరాబాద్ జూలై 11: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సందర్భమున అత్యవసర తంతితపాలా సేవను కొనసాగించుటకు అవసరమైన ఏర్పాట్లను తంతి తపాలాశాఖ వారు పూర్తిచేసినట్లు తెలుస్తున్నది.

కొన్ని ముఖ్యమైన తపాలాశాఖలలో 50 మందులకు పైగా ఉద్యోగులు సమ్మె కాలంలో ఏర్పాటు చేసిన ఫ్యాసులను తీసుకున్నట్లు కూడా తెలుస్తోంది. ఫ్యాసులు తీసుకొనుటకు సోమవారం సాయంత్రం వరకు గడువు వుంది.

ఇండియన్ నేషనల్ డిఫెన్సు వర్కర్సు ఫెడరేషన్ సమ్మెలో చేరదని ఆ సంఘంఅధ్యక్షుడు డాక్టరు బి. ఎస్. మేల్కోటే నిన్నసాయంత్రం ఒక ప్రకటన చేశారు.

సమ్మె కాలంలో ప్రభుత్వానికి సర్వవిధాలా సహాయపడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ బాలభటులు, బాలికా భటులు రాష్ట్ర కేంద్ర కార్యాలయం అధికారులన్నిటికీ ఆదేశించారు.

### రివిన్యూసిబ్బంది ముద్దతు

ఈసారిమ్మెను విరమించుటకు రెవిన్యూసిబ్బంది యత్నాలు! ప్రభుత్వంలో తొడ్పడుతున్నారు.

పశ్చిమ హైదరాబాద్ జిల్లాలో పలక్‌నుమానుండి, తిమ్మాపూర్ వరకు 23 మైళ్ళపొడవున రైలుమార్గమును కాపలా కాయుటకు తహశీల్దారు 70 మంది గ్రామోద్యోగులను పంపారు.

ఇదేరీతినుంచి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు జనరల్ కార్యాలయంలో "సమాచారకేంద్ర

## గంటల పంచాంగం

శార్వరినామ సం॥ ఆషాఢ బ॥ పంచమి 1960 సం॥ జూలై 12 మంగళవారం
సు॥ పంచమి సా. 5.9 శక రా. 2-86 పర్యంతం వ. 10-31 ఉ 12.18 అతు.
బ॥ పంచమి జూలై 13 బుధవారం
బ॥ పంచమి వ 8-84 పూర్వా రా 1-54 పర్యంతం వ. 8.50 ఉ 10.26 అతు.

# ఆంధ్రపత్రిక

ఒడలెరుగని యెరిందిక
కళకళ ఉత్సాహము నవ యువకుల కగు రా
జోదంత కవి పేయనికి
కవితాయువకు వరమధర్మవరమల వెల్లన్
(సుబోధాకరము)

శార్వరినామ సం॥ ఆషాఢ బ॥ పంచమి
మంగళవారం

## క్యూబా సంఘటనలు

క్యూబాలో డాక్టర్ కాస్త్రో విప్లవం లేవదీసి, నియంతృత్వపరిపాలనకు స్వస్తి చెప్పేటంతవరకు ఆదేశం అమెరికా క్రింద ఒక సంస్థానంలాగా వుంటూవచ్చింది. అక్కడ అప్పుడు అమెరికా మాటకు తిరుగులేదు; అమెరికన్ పెట్టుబడికి ఎదురు లేదు. క్యూబాలో రైలురోడ్ల దగ్గర నుంచి బస్సుమార్గాల దాకా, చెరుకు తోటల దగ్గర నుంచి పొగాకుపంటల దాకా అన్నీ అధికభాగం అమెరికన్ పెట్టుబడి క్రిందనే వుంటూ వచ్చాయి. అమెరికన్ బ్యాంకులు, హోటళ్ళు, వ్యాపారకర్మాగారాలు, ఇలా [illegible] కంపెనీలు, పొగాకుతోటల [illegible] చాలా వరకు అమెరికన్ చేతుల్లో నేవున్నవి. అయితే [illegible] లో డాక్టర్ కాస్త్రో అధికారంలోకి వచ్చిన అనంతరం ఆయన ప్రవేశపెట్టిన భూమి సంస్కరణవల్ల అక్కడి అమెరికన్ చెరుకు ఎస్టేట్లకు పెద్దదెబ్బ తగిలింది. అంతేగాక ఇంతవరకు ఒక "సంస్థానం" వలెనుగా వుంటూవచ్చిన క్యూబా (చిన్న ద్వీపం వైశాల్యం: 41631 చదరపు మైళ్ళు) స్వతంత్ర ప్రకటిస్తూ వచ్చింది. ఆ భూములకు జాతీయంచేసి అమెరికాకు పరిహారం ఇస్తున్న సందర్భంలో కాస్త్రో, అమెరికన్ ప్రభుత్వం పంపిన అభిప్రాయపత్రానికి ప్రత్యుత్తరంగా ఇట్లా తెలియజేశారు: క్యూబా క్షేమం, శ్రేయస్సు అంటే ఏమిటో నిర్ణయించగల అధికారం క్యూబా ప్రజలకు, క్యూబా ప్రభుత్వానికి మాత్రమే వుంది. క్యూబా స్వాతంత్ర్యాన్ని, గౌరవాన్ని కుంటితంచేసే పలహారాలను క్యూబా ప్రభుత్వం ఎప్పుడూ చెవిని పట్టించుకోదు. ఆ తర్వాత ఇప్పుడు క్యూబా ప్రభుత్వం అమెరికా నూనె కంపెనీలను (ఎక్సో, ఎస్సోలు) రెండింటిని, బ్రిటిష్ నూనె కంపెనీని (షెల్ ఆయిల్) తనవశం చేసుకున్నది. ఇందుకు కారణం ఇది: డాక్టర్ కాస్త్రో ప్రభుత్వం రష్యాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని అనుసరించి, రష్యా నుంచి క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నది. ఆ నూనెను శుద్ధి చేయవలసిందిగా ఈ విదేశ కంపెనీలను అర్థించింది. వారు తిరస్కరించారు. అందు మీదట కాస్త్రో ప్రభుత్వం ఆ కంపెనీలను తనవశం చేసుకున్నది. ఇందుకు ప్రతీకారంగా అమెరికా దిగుమతి చేసుకొనే పంచదార కోటాను కోసి, ఇలా ఇతర మైన మార్గాలను అనుసరించి, ఒక విధమైన ఆర్థిక దిగ్బంధనాన్ని ప్రయోగించింది. ఇందువల్ల క్యూబా లొంగివస్తుందని అమెరికా భావించి వుంటుంది. కాని క్యూబా ప్రభుత్వం తనదేశంలోని అమెరికన్ ఆస్తులను జాతీయం చేస్తూ ఈదిగ్బంధన చర్యలకు ప్రత్యుత్తరం ఇచ్చింది.

ఈ చర్యలను క్యూబా పార్లమెంటు ఆమోదించడమే గాక వశపరచుకున్న ఆస్తులకు పరిహారాన్ని చెల్లించే పద్ధతిని గూడ నిర్ణయించింది.

ఇట్లా ఈ చిన్న ద్వీపంలో అమెరికాకు వున్న సంబంధాలు సమమించి పోతున్నవి. క్యూబాలో కమ్యూనిజం చెప్పచేతల్లో వుంటే ప్రభుత్వం వీర్యదీపట్టు కూడా అమెరికా అధ్యక్షుడు ప్రకటించారు. రష్యా ప్రధాని క్రుశ్చేవ్ హెచ్చరికలతో ఈ పరిస్థితులు మరీ సమమించిపోయినవి. అమెరికాకు గూడా డాక్టర్ కాస్త్రోను ఏమి చేయడమూ అన్నది సమస్య అయిపోయింది. కాస్త్రో అనుసరిస్తున్న స్వాతంత్ర్య విధానం జయప్రదం అయితే దక్షిణ అమెరికాలో తమ పెట్టుబడులకు వున్న పట్టు, బలము సడిలిపోగలవని అమెరికా భయపడుతున్నది! అందువల్లనే ఈ సమస్యలో ముఖ్యమైన అంశం క్యూబాలో అమెరికన్ పెట్టుబడులు (ఇవి 8500 లక్షల డాలర్ల దాకా వున్నవి.) ఏమైపోతాయన్నది కాదు. కాస్త్రో తత్వం పెరిగితే అమెరికా పెత్తనం ఏమవుతుందన్నదే. ఇందులో రష్యా కల్పించుకున్నందువల్ల ఈసమస్య మరీ జటిలం అయిపోయింది.

అయితే ప్రపంచంలో స్వతంత్ర ప్రజాస్వామ్య రాజ్యాలు ఈసందర్భంలో గుర్తించవలసిన ముఖ్యవిషయం ఒక్కటి వుంది. తమ అభిరుచులకు ఇష్టంకాని పద్ధతులలో నడుస్తున్న జాతీయోద్యమాలను, వాదాలను కమ్యూనిజం క్రింద జమకట్టడం ఇటు ప్రజాస్వామ్యాలకుగాని, అటు జాతీయోద్యమాలకు గాని క్షేమంకాదు. మన స్వార్థ చింతలకు అడ్డుతగులుతున్న ప్రతి జాతీయోద్యమాన్ని కమ్యూనిజం అని నిందించడంవల్ల కమ్యూనిజం బలపడుతుందే తప్ప మరోధర్మం ఏదీ బలపడదు. 20వ శతాబ్దం అంతంలో గూడా 19వ శతాబ్దం ప్రారంభంనాటి ఆలోచనలతో వ్యవహరించడంవల్ల జరుగుతున్న దోషం ఇది. దక్షిణ అమెరికాలో ఇప్పుడు గూడ మన్రో సిద్ధాంతాలు, ఇతరమైన అసమ సమాధానాలు చెల్లుబాటు కావాలంటే కావు అందుకు ఈమధ్య దక్షిణ అమెరికాలోని దేశాలలో శ్రీ నిక్సన్‌కు తటస్థపడిన అనుభవమే నిదర్శనం. అందువల్ల జాతీయోద్యమం త్రివర్ణం చాటిన దేశాలలో (ఇందుకు కూడా స్వతంత్ర ప్రజాస్వామ్య రాజ్యాలు వైఖరే చాలా వరకు కారణం). 20వ శతాబ్దంలో అనుసరించతగిన విధానాలేమో ఆలోచించుకొనడం వాటిని అనుసరించడం తుంచిద. లేదా సూయజ్ కాలువను, ఇరాక్‌ను పోలిన వ్యవహారాలు, పరిస్థితులు ప్రవర్తిల్లుతాయి. అంతా మించిపోయిన తర్వాత విచారిస్తే లాభం ఎంతమాత్రం వుండదు. ఒకవేళ బలప్రయోగంతో క్యూబాలో కాస్త్రో తత్వాన్ని అణిచివేయగలమనుకున్నా అది అక్కడే గాక ఇంకో పదిచోట్ల మరొకరూపంలో ప్రాదుర్భావం పొందుతుంది.

## కేంద్ర సిబ్బంది సమ్మె

# ఆంధ్రలో అనుకూల ప్రతికూల సన్నాహాలు

విజయవాడ, జూలై 10: కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెచేసినప్పటికీ, ప్రజావసర సర్వీసులన్నీ మామూలుగా నడపడానికి తగు ఏర్పాట్లు ఒకవైపున జరుగుతూ వుండగానే, కేంద్ర ఉద్యోగులకు పొందిన వివిధ సంఘాలు సమ్మెకు అనుకూలంగాను, వ్యతిరేకంగాను తీరుగా ప్రచారం చేస్తున్నవి.

విజయవాడ స్థానిక కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. టి. సింగ్ నేడు పి. టి. ఇ. విలేఖరితో మాట్లాడుతూ విజయవాడలో కేంద్రప్రభుత్వోద్యోగులు, 8000 మందికలరని, అందులో నూటికి 90 మందికి పైగా సమ్మెకు సిద్ధంగా వున్నారని చెప్పారు. సమ్మెను నిషేధిస్తూ ఆర్డినెన్సుజారీ అయినప్పటికి సమ్మెకు అనుకూలంగా పెక్కు సంఘాల నుంచి సందేశాలు వస్తున్నవన్నారు.

పట్టణ గ్రేడ్ యూనియన్ కార్యాలయ, మజ్దూర్ సంఘం, మరి 14 గ్రేడ్ యూనియన్‌ల సంయుక్తంగా ఒకకర పత్రంద్వారా కేంద్రఉద్యోగులసమ్మెను బలపరచారు; ఉద్యోగులతో తగు సమాధానానికివచ్చి, సమ్మెను నివారించాలని విజ్ఞప్తి చేశారు.

దక్షిణ రైల్వే ఉద్యోగుల సంఘం సమావేశమై దక్షిణ రైల్వే కార్మిక సంఘం తలపెట్టిన సమ్మె దుష్ఫలితాలను పరిశీలించి, ప్రజావసర సర్వీసుల నిర్వహణలో ప్రజల సహకారానికి విజ్ఞప్తి చేశారు. సమ్మె దుష్ఫలితాలు రైల్వే సిబ్బందికి చెప్పాలని నిశ్చయించారు. ఇందుకుగాను విడివిడిగా ఉపసంఘాలను ఏర్పాటు చేశారు. జాతీయరైల్వే కార్మిక సంఘానికి చెందిన ఈ యూనియన్ కార్యదర్శి శ్రీసోయల్ మెరిట్ నేడొక ప్రకటనద్వారా తన సభ్యులు సమ్మెలో పాల్గొనరాదని విజ్ఞప్తిచేశారు. మూములుగా పనిలోకి వచ్చే రైల్వే కార్మికులకు ప్రభుత్వం తగిన రక్షణ ఇవ్వగలదనే ఆశాభావం ప్రకటించారు.

సమ్మె సందర్భంలో ప్రభుత్వానికి సంపూర్ణమైన సహకార మివ్వడానికి విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసు వారు సేవాదళ వాలంటీర్లు 850 మందిని శిక్షణతో ఆయత్తం చేశారు.

### తూ॥గోదావరి తపాలాసిబ్బంది సంఘాధ్యక్షుని రాజీనామా

తూర్పు గోదావరిజిల్లా బాల్లబతరగతి తపాలా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. సూర్యప్రకాశరావు కేంద్ర ఉద్యోగుల సమ్మెకు విముఖత్వంతో తమ పదవికి రాజీనామా చేశారు. శ్రీరావుకు గత 12 సంవత్సరాలుగా ఈ సంఘంతో సన్నిహిత సంబంధంవుంది.

రాజమండ్రిలోని కేంద్రఉద్యోగుల కార్యాచరణ సంఘంవారు ఆల్కాట్ గార్డెన్సులో శ్రీ దత్రపాణిరావు అధ్యక్షతను సభజరిపి కేంద్ర ఉద్యోగుల కోర్కెలు వివరించారు. శ్రీయుతులు పి. హెచ్. పి. సుబ్రహ్మణ్యం (పోస్టల్. 8 వ తరగతి) ఎస్. మురుగేశన్, వి. వి. రమణ (రైల్వే) జి. ఎస్. బాలాజీదాస్ (పురపాలక సంఘం ఉపాధ్యక్షులు) ఎస్. వెంకటేశ్వరరావు (పోస్టల్ - యూనియన్.) పి. కూర్మారావు (టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్) వి. దేవసహాయం (పోస్టల్.) పి. వెంకటేశ్వరరావు (కంట్రాక్టరు) ఎస్. ఎల్. నరసింహం (ఆంధ్ర పోస్టల్. సర్కిల్ మూడవతరగతి యూనియన్) పి. శంకరనారాయణ (టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్, మూడవ తరగతి. సర్కిల్ కార్యదర్శి) ప్రసంగించారు. కేంద్ర ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం ఆమోదించాలని సభలో తీర్మానించారు.

తూర్పు గోదావరిజిల్లా రైల్వే ప్రయాణీకుల సంఘం కాకినాడలో సమావేశమై కేంద్రఉద్యోగుల సమ్మెను ఖండిస్తూ ప్రభుత్వానికి పూర్తిసహకారం చేయడానికి వాగ్దానంచేస్తూ తీర్మానించారు.

### మచిలీపట్టణంలో సమర్థన

అఖిలభారత తంతి తపాలా సంఘం మూడు, నాలుగు తరగతుల మచిలీపట్టణం శాఖవారు, స్థానిక గ్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ జి. బి. వి. సుబ్బరాయశాస్త్రి అధ్యక్షతను సమావేశమై సమ్మె నిర్వయాన్ని బలపరచారు. రైల్వే, ఎక్సైజు, ఆదాయం పన్ను శాఖల ఉద్యోగులుకూడా సభలో పాల్గొన్నారు. శ్రీయుతులు ఎం. వెంకటరావు (టెలిఫోనులు) ఎస్. మధ్వాచారి (టెలిగ్రాఫ్) వి. ఎస్. ఆర్. కె. పరమహంస (మూడవ తరగతి యూనియన్ కార్యదర్శి) కృపారావు (తపాలా యూనియన్) ప్రభృతులు కేంద్ర ఉద్యోగుల కోర్కెలను, సమ్మెను బలపరస్తూ ప్రసంగించారు. శ్రీ ఎస్. భక్తవత్సలం, శ్రీ ఎ. ఎస్. అవధాని, (స్థానిక తపాలా ఉద్యోగుల సంఘాల అధ్యక్షులు) కూడా మాట్లాడారు. శ్రీ పరమహంస వందన సమర్పణతో సభ ముగిసింది.

మచిలీపట్టణం ఎస్. టి. కోల సంఘం కార్యవర్గం సమావేశమై కేంద్ర ఉద్యోగుల కోర్కెలపట్ల సానుభూతి ప్రకటించారు. సమ్మె చేస్తున్న కేంద్ర ఉద్యోగుల పక్షాన ఎస్. టి. కోలను నియమించి పనులు చేయించరాదని రాష్ట్రప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించారు.

### తిరునాలు లోనే సభ

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కొండారెడ్డి బురుజుదగ్గర బహిరంగసభ జరిపారు. సమ్మెలో పాల్గొనాలని తంతి-తపాలా సిబ్బందివారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెను కొనసాగిస్తే ప్రజలు సహించరు. సహకరించరని" స్థానిక పట్టణ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు అత్యవసరంగా సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ పాలాది రామయ్య చెప్పారు. సమ్మెను నిరసిస్తూ తీర్మానంచేశారు. వలంటీర్ల నేకరణకు నిశ్చయించారు.

జిల్లా కలెక్టరువద్దకు రాయబారం వెళ్ళేందుకు శ్రీ. పాలాది రామయ్య; యం. హుసేనప్పను ఎన్నుకున్నారు. పురపాలక సంఘసభ్యులు శ్రీ పుల్లన్న, యం. సి. సుభాకర్. 20 మంది యువకులు సమ్మె సందర్భంలో వారి సానాలలో పనిచేసేందుకు వాగ్దానం చేశారు. కుమారి టి. సుశీల, కుమారి టి. నిర్మలకూడా వచ్చి వాగ్దానం చేశారు.

శ్రీయుతులు వి. గిడ్డయ్య; ఆర్. వి. శేషాద్రి, శ్రీమతి టి. కె. రాజమ్మ, రాయలసీమ ఆదిమనివాసుల సంఘ అధ్యక్షులు శ్రీ జి. యి. బహదూర్ కూడా సమ్మెను నిరసిస్తూ ప్రసంగించారు.

### పశ్చిమ గోదావరి జిల్లాలో

భీమవరం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ జాలూడి శేషరావు అధ్యక్షతను కార్యవర్గ సమావేశమై కేంద్ర ఉద్యోగులు తలపెట్టి సమ్మెపట్ల తమ తీవ్రనిరసన తెలియజేయ వలసిందిగా పట్టణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. సమ్మె పరిస్థితులను ఎదుర్కొనుటకు శ్రీయుతులు జాలూడి శేషరావు, ఆకుల సత్యనారాయణ, వారధి మధుసూదనరావు, వారపు రాజు సుబ్బారావులతో ఉపసంఘం నియమించారు.

నర్సాపురం తాలూకా మండల కాంగ్రెసు కమిటీ, పాలకొల్లు పట్టణ కమిటీలు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతను సమావేశమై కేంద్ర ఉద్యోగుల సమ్మెను ఎదుర్కొనుటకు గాను స్వచ్ఛంద సేవకులుగా పనిచేయడానికి ముందుగా కమిటీ సభ్యులు, మ్యునిసిపల్ కౌన్సిలర్లు తమపేర్లను పోస్టుమాస్టరుపై యిచ్చి నమోదు చేయించారు. వారిలో శ్రీయుతులు డాక్టరు ఎ.పి. గోపాలం, కరిమెరక రామ నరసింహులు, పొకల నర్సింహారావు, మున్సి వెంకట నారాయణ, మామిడి పోతేశ్వరరావు, అద్దేపల్లి సత్యనారాయణమూర్తి వగైరా 20 మంది వున్నారు. ఇంకా 200మందిని నమోదుచేయడానికి తీర్మానించారు.

ఏలూరు పట్టణ కాంగ్రెసు కమిటీ శ్రీ బొట్ల భీమేశ్వరరావు గారి అధ్యక్షతను సమావేశమై కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మె నిష్క్రియం ఉపసంహరించుకొని జీతభత్యాదయ ముతకోడ్పడవలసినదిగా కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. సమ్మెవలన ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వ కార్యకలాపాలకు వాలంటీర్లను సమీకరించడానికి నిశ్చయించారు.

### మార్కాపురంలో సభ

కేంద్ర ఉద్యోగుల సమ్మెకు మార్కాపురంలో సన్నాహాలను గురించి మార్కాపురంతాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. వి. రమణయ్య కింది ప్రకటన చేస్తున్నారు:

"7-7-60 ఆంధ్ర దినపత్రికలో సమ్మెకు ఆంధ్రలోని కేంద్ర ఉద్యోగుల సన్నాహము అను శీర్షిక క్రింద నేను కేంద్ర ఉద్యోగుల సమ్మెను సమర్థించు నట్లు అర్థమయ్యే విధముగా ప్రచురింపబడినది. నేను కేంద్ర ఉద్యోగుల సమావేశమునకు హాజరై సమ్మెను వ్యతిరేకిస్తూ సమ్మెచేసిన, జేశేయునకు, ఉద్యోగులకు, ప్రజలకు ఎట్టి పరిస్థితులలో క్షేమకరము గాదని స్పష్టముచేసినాను. నేను సమ్మెలను ప్రోత్సహించేవాడను కాను"

శ్రీ డి. కృష్ణమోహనరావు (మార్కాపురం, పోస్టాఫీసుల ఇన్‌స్పెక్టరు) ఇలా వ్రాస్తున్నారు:

"ఆ సభలో నేను పాల్గొన్నాను. సమ్మె చేయవలదని విజ్ఞప్తిచేశాను. పిర్యాదులేమైనా వుంటే సమాలోచనలకు గల అవకాశాలన్నీ వినియోగించుకోవాలని ఉద్బోధించాను. ఇప్పటి పరిస్థితులలో తంతి తపాలావారి సమ్మె బేషరుతుగా అపసవ్యమని, దుస్సలహాలతో కూడినదని కూడా చెప్పాను."

# సమ్మె నెదుర్కొడానికి మద్రాస్ ప్రభుత్వ సన్నాహాలు

మద్రాసు, జూలై 10: కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సందర్భము నమద్రాసు ప్రభుత్వము వారు నియమించిన మంత్రివర్గ ఉపసంఘం నేటి సాయంకాలం సమావేశమై సమ్మెను ఎదుర్కొనుటకు, శాంతిభద్రతల నిర్వహణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు.

అంతరంగికశాఖమంత్రి శ్రీ భక్తవత్సలం, మంత్రులు శ్రీసుబ్రహ్మణ్యం, సెంకట్రామన్ ప్రభృతి కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వరన్, హోంశాఖకార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. విజార్, ఐ.జి. శ్రీ బాలకృష్ణమేస్త్రి, పబ్లిక్ శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ కె. ద్రవ్యం హాజరయ్యారు.

సమ్మె జరగటం ఖాయంఅయితే ప్రజావసర సేవలను నిర్వహించటానికి అనేకమంది విద్యార్థులుముందుకు వస్తున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు. అయితే ప్రస్తుతము విద్యార్థుల సేవను వినియోగించుకోకూడదని ఉపసంఘం వారు నిశ్చయించారు.

### తపాలా సౌకర్యాల కుదింపు

జూలై 9 వ తేదీన ప్రకటించిన తంతి తపాలా సౌకర్యాల తగ్గింపుకు అదనముగా తంతి, తపాలాశాఖ మరికొన్ని సౌకర్యాలనుకూడా తగ్గించినట్లు ప్రకటించారు.

మద్రాసునగరంలో వివిధ తపాలా కచేరీలలోని పబ్లిక్ కాల్ ఆఫీసులను జూలై 11 అర్ధరాత్రినుండి మూసివేస్తారు. సి. టి. ఒ. త్యాగరాయనగర్ పోస్టాఫీసులలోమాత్రం ట్రంక్ కెళ్లికి ఫోన్ అంగీకరిస్తారు. వ్యక్తులకుపంపే ప్రభుత్వ రిజిస్టర్డుపుత్తరాలను, పంపేవారిబాధ్యత మీద పెద్యాల్లు బ్యాంకులుపంపే రిజిస్టర్డు పుత్తరాలను తీసుకుంటారు.

మద్రాసు, జూలై 10: సిటీపోలీసు చట్టం సెక్షన్ 41 క్రింద నగరంలో సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిషేధిస్తూ పోలీసు కమిషనర్ శ్రీ ఆర్. యం. మహాదేవన్ ఉత్తర్వు జారీచేశారు. ఈ ఉత్తర్వు జూలై 11 అర్ధరాత్రినుండి 25 వ తేదీ అర్ధరాత్రి వరకు అమలులో వుంటుంది.

సమ్మెకాలంలో ప్రత్యేక పోలీసు ఉద్యోగము చేయుటకు దాదాపు 200 మంది వలంటీర్లు పేర్లు నమోదు చేయించుకున్నట్లు తెలుస్తున్నది. 15 గురు రిటైరు అయిన పోలీసు ఉద్యోగులు, ఒక జమేదారు పని చేయటానికి నగర పోలీసు కేంద్ర కార్యాలయానికి వచ్చారు.

నగరములోని కీలక స్థానాలను సంరక్షించే నిమిత్తము పోలీసు సిబ్బంది యావత్తును సమీకరిస్తున్నారు.

### బియ్యం రవాణాపై నిషేధం లేదు

మద్రాసు, జూలై 10: ఆంధ్రప్రదేశ్ నుండి మద్రాసులోని స్టేషనులకు బియ్యం, ధాన్యము బుకింగ్ నిలుపుదల చేయలేదని దక్షిణ రైల్వేవారు ప్రకటించారు. రవాణాపై ఎల్లాంటి నిషేధము లేదని తెలియజేశారు. వాస్తవానికి జూలై మొదటి 9 రోజుల్లో 880 బ్రాడ్ గేజ్ వాగనులు, 179 మీటరు గేజ్ వాగనుల చొరకు ఆంధ్రప్రదేశ్ నుండి మద్రాసు, కేరళ ప్రాంత స్టేషనులకు రవాణా అయిందని తెలియజేశారు.

# బ్రిటన్‌లో గ్రామీణ పరిశ్రమలు

శ్రీ లియొనార్డ్ రూల్

పారిశ్రామికయుగం ప్రారంభంలో గ్రామాలలోని శ్రామికులు తమ నీతిగతులను కాపాడుకోవాలని ఆశించినట్లే పరిశ్రమలున్న పట్టణాలకు పలస వెళ్ళడంకంటే చేయగలిగినదేమీ కనిపించేదికాదు. గ్రామాలలోనే వుండి యంత్రాల సంగతి సందర్భాలు తెలుసుకునే వీలు ఉండేదికాదు.

వ్యవసాయంలో యంత్రాలవాడకం యొక్క వైపరీత్యాన్ని శ్రామికులు గ్రామాలలోనే ఉండి నివారణం సంపాదించే అవకాశాలు ఎక్కువయినవి. ట్రాక్టర్లు, పాలు పితికే యంత్రం వంటివి వచ్చినవి. పలుగూ పారలతో మూడిరిగా కేవలం చేతులతోనే వీటిని పనిచేయించడం సాధ్యంకాదుగదా!

వ్యవసాయపు పనులకు యంత్రాలను వాడిన ఫలితంగా వ్యవసాయ విధానాలు పూర్తిగా మారిపోవడమేగాక గ్రామీణ జీవితంలోనే చాలా మార్పులు వచ్చినవి. గ్రామాలలోని చేతిపనులు విస్తృతమైనవి; కొత్తి గ్రామ పరిశ్రమలు పెంపొందినవి.

### పరిశమల మండలి

గ్రామ పరిశ్రమల మండలిద్వారా పైన వివరించిన కృషిని ప్రభుత్వం ప్రోత్సహించింది. చిన్న కర్మాగారాల నిర్మాణం ముడిసరుకు కొనడం దగ్గర నుంచి తయారైన వస్తువులను అమ్మడం దాకా అన్ని విషయాలను గురించీ సలహా ఇస్తుంది ఈ మండలి. గ్రామాలలోని శ్రామికులకు శిక్షణ ఇస్తుంది. గ్రామాలలోని పరిశ్రమలలో శ్రామికులు ఎట్లా పనిచేస్తున్నదీ పరిశీలించడానికి నిపుణులను పంపిస్తుంది. ఆధునిక యంత్రాలను వారికి ఎరుకపరిచి పద్ధతులను నేర్పిస్తుంది. ఇటువంటి పద్ధతుల ఫలితంగా ఇప్పటికే జనంలో కిటకిటలాడుతున్న పట్టణాలకు శ్రామికులు పల్లెలనుంచి వలసవెళ్లే అవసరం తప్పుతుంది. అంతేకాదు. ఇంతవరకూ రాణాకు రాని గ్రామాలలోని నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకు వస్తుంది. విశాల దృష్టి అలవడే అవకాశం ఉంటుంది.

ఈ విధంగా యీ మండలి కృషి జరిగినంతకీ ప్రయోజనకరంగా ఉంటుంది.

వ్యవసాయంలో గుఱ్ఱాలకు బదులు ట్రాక్టర్లు, మోటారుకార్లూ వాడకం లోకి వచ్చిన కొద్దీ గ్రామాలలో ఇంజనీరింగ్ పెంపొందింది. వ్యవసాయ పరికరాలలో యంత్రాలలో కొన్నింటికి చిన్న చిన్న మరమ్మతులు గ్రామాలలోని విశ్వకర్మలు చేయగలిగారు. మెల్లి మెల్లిగా యంత్రాలకు సంబంధించిన ఇతర మరమ్మతు పనులను కూడా నేర్చుకున్నారు 'వెల్డింగ్' వంటిపనులు తెలిసినవి. అదేళ్లో, వీటిని వ్యవసాయ యంత్రాల సందర్భంలోనే గాక ఇతర వస్తువులను తయారు చేయడానికి కూడా ఉపయోగించ వచ్చని తెలిసి వచ్చింది; గ్రామాలలోని ఈ కార్యాలాలు ఇటీవల చాలా అభివృద్ధి చెందినవి. ఎనుమతి చేయదగిన రకాల వస్తువులు కూడా చాలా తయారు చేస్తున్నవి.

సీసాలు పలిశీలించే టెలిస్కోపులూ, సుహీలు అలంకరణ వస్తువుల డబ్బాలు, కాగార్ పొరలు పరికరాలు వంటివాటిని తయారు చేయడంలో గ్రామాలలోని శ్రామికులకు శిక్షణ ఇస్తున్నారు.

వ్యవసాయ కార్యకలాపాలలో వాడే యంత్రాలు చాలా సంక్లిష్టమవుతున్నవి. వాటివలన వ్యవసాయ పనులన్నీ యంత్రాలతోనే జరుగుతున్నవి అంటే గ్రామాలలోని ఇంజనీర్ల అవసరం ఎక్కువైందన్నమాట. వారు లేకపోతే కొన్ని రోజులపాటు వ్యవసాయ యంత్రాలు మూలపడవలసి రావచ్చు లేదా అవసర సమయంలో ఇబ్బంది పడవలసి రావచ్చు ఈ యంత్రాలు సుదూర ప్రదేశాలలో శ్రామికులకు శిక్షణ ఇచ్చేందుకు ఇంజనీరింగ్ అధ్యాపకులను పంపిస్తుంది గ్రామీణ పరిశ్రమలమండలి. ఈ అధ్యాపకులు తాము పనిచేయవలసిన గ్రామాలలోనే నివసిస్తారు.

పాడైపోయిన యంత్రాలను బాగు చేయడం, వస్తువులను తయారుచేయడం, తెలిసినంతమాత్రాన చాలదు ఈ రోజుల్లో వాడికైన వస్తువుల అధునిక అభిరుచులకు అనుగుణంగా తయారు చేయగలగాలంటే కొత్తయంత్రాల సంగతి ఎప్పటికప్పుడు తెలుసుకొంటూండాలి. అందుకు సంబంధించిన నిపుణులు కూడా ఉన్నారు. గ్రామ పరిశ్రమల మండలికి, పని పరికరాల పద్ధతులు తెలుసు ఈ నిపుణులకు. చేతిపనుల వారిలో ఎవరు ఏయే పద్ధతులలో పనిచేస్తున్నదీరు పరిశీలించి అంతకంటే సులభంగా పనిచేసే పద్ధతులను సూచిస్తూంటారు.



తన పని తాను యథాప్రకారం చూసుకుంటున్న బ్రిటిష్ పడుచు.

# లేఖలు

## పేదవిద్యార్థుల వసతి గృహాల వ్యాపారం

ఆర్యా, ప్రభుత్వము ప్రస్తుత ధరల దృష్ట్యా పేదపిల్లలకనియిస్తున్న బోర్డింగు గ్రాంటుమొత్తం పెంచడానికి ఆలోచిస్తూ ఉండడమేగాక, ప్రతీ వసతి గృహానికి గ్రాంటుసంఖ్యకూడా పెంచడము సంతోషదాయకం. అయితే యీ వసతి గృహాలు ఏదీ ఎట్లా నిర్వహింపబడుతుంది ప్రభుత్వానికి స్పష్టముగా తెలియకపోవచ్చు నేమోగాని, విద్యార్థులకు, వారిసంరక్షకులకు, ఆప్రాంతీయులకుమాత్రం స్పష్టముగా తెలుసును. ప్రజాందోళనకో, అధికార్లరిమార్కులకో మరెంగుకో ప్రభుత్వమే వసతి గృహాలను నడపబోతుందని, మరలఎందుకో విరమించుకుంటుందని, పత్రికల ద్వారా వింటున్న వార్తలను బట్టి చూడగా, ఇది కొంతవరకైనా ప్రభుత్వానికి తెలియని అవసరీతిగాదని ఊహించుకోవలసి వస్తున్నది. ప్రభుత్వమే తీసుకొని వీనిని నడిపిన, నడపకపోయిన కనీసం యిస్తున్న గ్రాంటు సద్వినియోగము అయ్యేందుకై తీసుకోవలసిన చర్యలు తీసుకోకుండా, యింత ఉదారంగా పేదపిల్లల పేరు మీద గ్రాంటు యిస్తూండడం ఎవరికోసమో అని సందేహం కలుగుట సహజం.

విద్యార్థులు తమకు మానేజర్లు మెతుకులుపెట్టకపోలేదని గోల; అధికార్లు హాస్టల్సులో (గ్రాంటుతగిన పిల్లలు లేరని రిమార్కులు. ఇచ్చేగ్రాంటులు అధికార్ల లంచాలకే చాలడంలేదని యీ వ్యాపారములో మేమెంత నష్టపోతున్నామో ఎవరికి తెలుస్తుందని మానేజర్ల గోల. ప్రభుత్వమంటేను, దేవుడంటేను భయభక్తులు గలవారు నీతి నిజాయితీలందు విశ్వాసముగలవారు జాతీయతగలవారు కొందరు సక్రమముగనే నిర్వహిస్తున్నారు. అట్టివారెప్పుడు అభినందనీయులే. కాని రాజకీయముగ పరపతి పరిచయాలు గలవారు మాత్రం నిర్భయముగ ఎంతో అవినీతిగ, యిదొక వ్యాపారంగా సాగిస్తూ ఉండటంమాత్రం విచారకరం. సంవత్సరాంతమందు పాఠశాలకో పనకో యిచ్చేందుకు అధికార్లెవరయినా వస్తున్నారని కబురు పెట్టినప్పుడుమాత్రం విధిగా వసతిగృహానికి హాజరు కావడానికనే ఒప్పందాలపై కొన్ని దరఖాస్తులు రిసిడెన్షియల్ స్కాలర్ షిప్పులు శాంక్షనుకోసం ఏమూడోవంతో యివ్వడానికే వారు బయటనే ఉండడానికి కొన్ని దరఖాస్తులు, తీసుకొని రోల్సు సంఖ్య పెంచి చూపించడం, ప్రాథమిక పాఠశాలలో చదువు 4, 5 తరగతుల పిల్లలకు కూడా గ్రాంటు యిచ్చేందుకు రూల్సు ఉన్నందున వారు పిల్లలవుట చేత ఎక్కువగా మిసలుతుంది, లోటు పాట్లున్నవారు అడగడానికి కోరులేనివారని, వారినేఅన్వేషించి చేర్చుకోవడం, ఎప్పుడేవరుఅకస్మాత్తుగాచివరి విజిటుచేస్తారోవని కొన్ని సెలవు సరఖాస్తులు వ్రాసి ఉంచి ఎప్పుడూ దాచిపెట్టడము, వగైరా అవినీతిపనులుచేస్తూ అటు ప్రభుత్వాన్ని, యిటు పేద విద్యార్థులను మోసం చేస్తున్నారు కొందరు. యిటువంటి వారికి కూడా ప్రభుత్వం మామూలుగనే గ్రాంటు యిస్తూఉండడం అది ఎవరికోసం. యిస్తున్నట్లు? ఇక స్కూళ్ళలో యిచ్చే స్కాలర్‌షిప్పులు విద్యార్థులకు ఎంత దక్కుతకో అది విద్యార్థులకు ఆ ఉపాధ

# సోషలిస్టు సత్యాగ్రహం

## 20 వేలమంది అరెస్టు

హైదరాబాదు, జూలై 9: సోషలిస్టుపార్టీ ప్రారంభించిన సత్యాగ్రహం నందర్భమున ఇంతవరకు మొత్తము 20 వేలమంది అరెస్టు అయినట్లు పార్టీ కేంద్రకార్యాలయం ప్రకటన ద్వారా తెలుస్తున్నది. ఇందులో 6,500 మందికి పైగా శిక్షలు విధించారు.

# ఇటలీలో వామపక్ష ఉద్యమం

## ప్రభుత్వ కఠిన వైఖరి

రోమ్, జూలై 9: క్రిస్టియన్ డెమొక్రాట్ మైనారిటీ (ప్రభుత్వం) వామపక్ష ఉద్యమంపై కఠిన వైఖరి అవలంబించేందుకు నిశ్చయించింది. వామపక్ష ఉద్యమంవల్ల ఇటలీలో 8 మంది మరణించారు. కనీసం 137 మంది గాయపడ్డారు. వారిలో 72 మంది పోలీసులు గాయపడ్డారు. 15 దినాలు ఉద్యమాన్ని అణచవలసిందిగ సెనేట్ అధ్యక్షుడు శ్రీ సెలారె మరాగోరా చేసిన ప్రతిపాదనను పార్టీ అంగీకరించింది. ఈ ప్రతిపాదనవల్ల శాంతిభద్రతలు నెలకొల్పేందుకు తగిన చర్యలు అమలుజరిపేందుకు ప్రభుత్వానికి పూర్తిస్వేచ్ఛ వుండదని ప్రభుత్వానికి దగ్గర సర్దాలవారు అంటున్నారు.

పార్లమెంటు విధిభాగవతం కాకుండ భేదాభిప్రాయాలలో తమ కార్యక్రమం పూర్తిగా నిర్వర్తించేందుకు మంత్రివర్గం నిశ్చయించిందని గతరాత్రి మంత్రివర్గం ప్రకటించింది.

అక్టోబరు 31 వరకు తన ప్రభుత్వం ఉంచేందుకు శ్రీ టాంబ్రోని కోరుతున్నారు.

# నేతాజీ ప్రసంగాల ప్రచురణ

## ప్రభుత్వం నియమించిన సలహా సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 10: నేతాజీ సుభాష్ చంద్రబోసు చేసిన కొన్ని ప్రసంగాల ప్రచురణకు గాను భారతప్రభుత్వం ఏర్పాటు చేసిన సలహాసంఘం ఒక ప్రకటన చేస్తూ తన ప్రచురణకు అవసరమైన సమాచారాన్నంతా తమకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేసింది. భారత ప్రభుత్వ సమాచారశాఖ ప్రచురించే ఈ గ్రంథంలో నేతాజీ తమ జీవితకాలంలో చేసిన ముఖ్య ప్రసంగాలను యుద్ధకాలంలో విజ్ఞప్తులలో చేసిన వాటితోపాటు పొందుపరుస్తారు. భారత స్వాతంత్ర్య సమితిపాలు నెలకొల్పిన దిన, వార, పక్ష పత్రికలు, ఎవరివద్దయినా వుంటే వాటిని ఇవ్వవచ్చు. వాటిల్లో ముద్రితమైన ప్రసంగ భాగాలను తీసుకొని తిరిగి ఇచ్చేస్తారు.


కావలెను

S.S.L.C. & P.U.C. పాస్ (or) ఫెయిల్ స్త్రీ పురుషులకు, అసిస్టెంట్ సేల్సుమాస్టర్లుగను, పార్టనర్ మరియు లిఫ్టర్ అవసరంలుగను, సెలిగ్రఫిస్టులుగను, కిన్నలర్సుగను ఉద్యోగములు చేయుటకు శిక్షణ యివ్వబడును. Prospectus కు 25 N.P. పంపవలయును.

A. T. & W. T. College, Pothurivarithota, Guntur-1.






సెంట్రల్ ఎక్సయిజ్ కలెక్టరేట్, మద్రాసు.

నెం. 15, హారింగ్‌టన్‌రోడ్, చెట్‌పట్, మద్రాసు-31 నందున్న కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్‌వారు 18-7-60 తేదీన మ॥ 3 గంటలకున్నూ, మరునటి దినములలో ప్రతిదినము అదే వేళల కున్నూ యీ క్రింది సరకులకు పూర్తి అనుభరకు వేలము విక్రయములు జరుపబడును. కాస్ట్ టెన్ కలములు(పార్కర్, పెన్ పగ్గరా), ప్లేట్లు, వాచీ స్ట్రాపులు, కాస్ట్ టెన్ పెన్ నిబ్బులు, కంప్లీట్ యొక్క రంపములు మరియు అకురాళ్లు, సైకిళ్ళు, టాయిలెట్ సామగ్రి, సెలూన్ బట్టలు, ట్రేన్ బట్టలు, దూది, సెలామ మరియు నీలక్ బట్టలు, యింకా పలు విధములైన సామగ్రి అమ్మబడును. సరకులు నిబంధనలూ, సామగ్రియొక్క వివరములు లిస్టు కావలసిన పై ఆఫీసు సూపరింటెండెంట్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, ఎక్సైజ్ ప్రివెంటివ్ వారి నుండి పొందవలెను. DA 457(7)/60.

"ప్రాజెక్టు ఇండియా 1960" అనే పథకంక్రింద 14 మంది అమెరికన్ విద్యార్థులు మొన్న జూలై 8 వ మద్రాసు వచ్చారు. వీరు దక్షిణ భారతదేశంలో మూడువారాలపాటు పర్యటిస్తారు. ఈ బృందానికి రెవరెండ్ డాన్ హార్ట్‌సాక్, శాంథామ్సన్‌లు నాయకులు.

# అమెరికా విద్యార్థి బృందం రాక

## మద్రాసులోని వివిధ కళాశాలల సందర్శనం

మద్రాసు, జూలై 10: దక్షిణభారత దేశంలో మూడు వారాలపాటు పర్యటించేందుకు, లాస్ ఏంజెలెస్, రివర్‌సైడ్, శాంటా బార్బరాల్లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన "ప్రాజెక్టు ఇండియా 1960" బృందానికి చెందిన అమెరికన్ విద్యార్థులు 14 మంది బొంబాయినుంచి మొన్న ఉదయం ఇక్కడకు వచ్చారు.

ఈ బృందం వెంట వచ్చిన ఇద్దరు అధ్యాపకుల నాయకత్వాన, కాలిఫోర్నియా విద్యార్థులు రెండు జట్లుగా విడిపోయి, అనేక దక్షిణ భారత కేంద్రాలు సందర్శించి కళాశాలల విద్యార్థులను కలుసుకొంటారు. ఈ జట్లు రెవరెండ్ డాన్ హార్ట్‌సాక్ (నాయకుడు) మిస్ మిల్లిసెంట్ ఆండర్సన్, పీటర్ బ్రెహెంట్, రిచర్డ్ కాహెమెన్, మిస్ కారెన్‌లేస్ హాల్మన్, మిస్ జాడిత్ వుల్ఫ్, డాన్ ఏ. స్కాట్లర్, జాన్ యంగ్. రెండవ జట్టు, కాక్ థామ్సన్ (నాయకుడు) జేమ్స్ ఎస్ట్రాం, మార్విన్ గోల్డ్‌మన్, మిస్ బ్రెండా డి. లాకిన్, రోనాల్డ్ డి. లార్డంట్, శేషుకుమార్ సకాత, మిస్ బెర్నిస్ లారన్ మూర్ బ్రైడ్, మిస్ కారెన్‌లీ ఫాంకు.

మొదటి జట్టు వచ్చేవారం మంతా మద్రాసులో ఉండి, కళాశాలలు సందర్శించి, విద్యార్థి బృందాలు, సంస్థలతో సమావేశములు నిర్వహిస్తుంది.

ఈ ప్రాజెక్టు బృందం వారందరూ తిరిగి కలుసుకొని ఆగస్టు మొదటి వారంలో ఉత్తర భారతదేశ పర్యటనార్థం బయలుదేరి వెళ్తారు.

ఈ కార్యక్రమం క్రింద కాలిఫోర్నియా యూనివర్సిటీనుంచి భారతదేశం వచ్చిన విద్యార్థి బృందాల్లో ఇది తొమ్మిదవది. భారతీయ విద్యార్థులకు అమెరికన్ జీవితాన్ని గురించి వివరంగా తెలియజేసి, భారతీయ జీవిత రీతులను అమెరికన్ విద్యార్థులు స్వయంగా చూసి తెలుసుకొనే లక్ష్యంతో ఆ కార్యక్రమం ప్రారంభించబడింది.

ప్రస్తుతం భారత దేశంలో పర్యటిస్తున్న ఈ బృందం, భారతీయ సంస్థలకు బహూకరించే నిమిత్తం 30,000 అమెరికన్ గ్రంథాలను పోగుచేసింది. న్యాయశాస్త్రం అభ్యసిస్తున్న మార్విన్ గోల్డ్‌మన్ నాయకత్వంక్రింద ఈ పుస్తక సేకరణ కార్యక్రమాన్ని ఈ బృందం భారతదేశానికి బయలుదేరకముందు ప్రారంభించింది. ఇంతకుముందు వచ్చిన ప్రాజెక్టు ఇండియా బృందాలు అనేక భారతీయ సాంఘిక సేవా సంస్థలకు సహాయం చేసినవి.

# ఇండోనీషియాలో అమెరికన్ ఆస్తులు

జకార్తా, జూలై 10: తప్పిపోయి న్యూగినీలో దిగ్బంధించబడ్డవారి సైనిక ప్రయత్నాలను అమెరికా ఆమోదిస్తున్నందుకు నిరసనగా ఇండోనీషియాలోని అమెరికా ఆస్తులన్నీ స్వాధీనం చేసుకోవలసిందిగా ప్రభుత్వానికి కార్మిక సమాఖ్య "సాబ్సీ" విజ్ఞప్తి చేసింది.

# ఆగస్టు 16 న సైప్రస్ రిపబ్లిక్ అవతరణ

నికోసియా, జూలై 10: ఆగస్టు 16 వ తేదీ మంగళవారం సైప్రస్ స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటించబడుతుందని గవర్నరు సర్ హూలాన్ ఫూట్ నేడు ప్రకటించారు.

# సమ్మెకు దిగడం దేశానికి క్షేమంకాదు

## తంతి తపాలాశాఖ సిబ్బందికి కేంద్రమంత్రి డా॥ సుబ్బరాయన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 10: కేంద్ర రహదార్లు, సమాచారాల మంత్రి శ్రీ పి. సుబ్బరాయన్ తన అధికారంక్రింద పనిచేసే ఉద్యోగులను సమ్మెనుండి మానుకోవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

వేతన సంఘ సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చేందుకు సమ్మె కుదిగినదనితంతిపాలాజాతీయసంఘంకు నేను విజ్ఞప్తిచేశాను. ప్రధాన కార్యదర్శికి, ఇతర కేంద్ర ఉద్యోగుల సంఘాల కార్యదర్శులకు వారి కోరికలను విచారించవలసిందిగా, ప్రధాని విజ్ఞప్తి ప్రకారము సమ్మెను మానుకొని శాంతియుత పరిష్కార మార్గాన్ని అనుసరించవలసిందిగా సలహానిచ్చాను. సంప్రతింపులకు అవకాశాలు లేకపోతేనే సమ్మెకు దిగవలెకాని ఎప్పుడంటే అప్పుడే సమ్మెకు దిగకూడదు. సమ్మె తుదిచర్యగా తీసుకోవాలి సమ్మెకు దిగడం పారిశ్రామిక సంస్థలకు మాత్రమే పరిమితము; సమంజసము: కాని ప్రభుత్వోద్యోగుల విషయంలో సమ్మె ప్రసక్తే వుండకూడదు.

ప్రజాసేవకు తమకు తాము సాటి చూసుకోకుండా దేశానికి సేవ చేయ ప్రజాసేవ కన్నా త్యాగం చేయవలసిందిగా కోరితే అది దేశభాగ్యము కొరకే. ప్రధాని నెహ్రూ సమ్మె జాతీయ విరుద్ధమనటంలో గల యథార్థాన్ని ప్రతి భారతిపౌరుడు గుర్తించగలడు. దేశానికి నేలువేస్తూన్నా రేమో పరీక్షించుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను నేనుకోరుతున్నాను. ప్రభుత్వ అవసరాల విషయంలో ప్రదర్శించిన ఆర్డినెన్సును పరిశీలించ వలసిందిగా నా సలహా వారి నాయ్యబద్ధమైన కోరికలను అణచిపెట్టవలెనని ప్రభుత్వ అభిప్రాయం కాదని కూడా జ్ఞప్తి వుంచుకోవలసి వుంది. దేశభద్రత, ఆర్థిక భవిష్యత్తు చెడిపోయే స్థితి వస్తుంటే ప్రభుత్వం చూస్తూ కూర్చోదు. అందువల్ల కష్టపడి పొందిన స్వతంత్రమునిచ్చిన్న మైపోతుంది పరస్పరం అర్థము చేసుకొని పరిష్కారం చేసుకొనే పద్ధతి తంతితపాలా శాఖవారు మొదటినుండి అనుసరిస్తున్నారు. ఇప్పుడీ పద్ధతి ఎందుకు వదిలి పెట్టారో కారణం తెలియదు. తంతితపాలాశాఖ ఉద్యోగులు సమ్మె నోటీసులను ఉప సంహరించుకుంటారని భావిస్తున్నాను.

అఖిలభారత తపాలా ఎస్ట్రాడిపార్టుమెంటు ఉద్యోగులసంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. నంబంధమ్ (యం. పి.) తనసంఘంలోని ఉద్యోగులను సమ్మెలో చేరవద్దని, వారి వారి పనులలో నిజాయితీతో పని చేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ ప్రకటించారు.

ఎస్ట్రాడిపార్టుమెంటు ఉద్యోగులను మూకూలు ఉద్యోగుల స్థానాలలో పనిచేయవలసిందిగా బలవంతపెట్టబడ్డని, అలా చేస్తే అసంతృప్తి ఏర్పడుతుందని ప్రభుత్వానికికూడా శ్రీ సంబంధం విజ్ఞప్తిచేశారు.

రాజస్థాన్ సర్కిల్‌లోని తంతితపాలాశాఖ 3, 4 తరగతుల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అధ్యక్షుపదవికి రాజీనామా యిచ్చారు. ఉత్తర పరిహద్దులో తోటి సైనికఉద్యోగులు వారి జీవితాలనే త్యాగంచేసే సమయంలో ఉద్యోగులు సమ్మెచేయ నిశ్చయించినందుకు నిరసనగా రాజీనామాను యిచ్చారు.

ఆర్డినెన్సు ప్రకటించినూ గ్వాలియర్‌లో 3 వేలమంది సమ్మెచేయ నిశ్చయించినారని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం స్థానిక కార్యదర్శి తెల్పారు.

సమ్మె సమయంలో స్వచ్ఛందసేవ చేస్తామని రెండవందలమంది పేర్లు నమోదు చేయించారు.

ఢిల్లీనుండి భోపాల్ బయలుదేరి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కట్జూ గ్వాలియర్‌లోని ఉన్నతాధికారులతో సమ్మెను ఎదుర్కొనేందుకు చేసిన ఏర్పాట్లనిమయం చర్చించారు.

సిల్గాంగ్‌లోని తంతితపాలాశాఖోద్యోగుల సంఘాలు "అస్సాం అంతటావున్న పరిస్థితి దృష్ట్యా" వారిని సమ్మెనుండి మినహాయించవలసిందిగా కేంద్ర సంయుక్త కార్యాచరణ సంఘాన్ని కోరాయి.

అస్సాం రాష్ట్రంలోని ప్రజలు వారి వారి బంధువుల సమాచారము తెలుసుకునేందుకు ఆతురతగా వున్నందున తంతితపాలాశాఖవారు పనులుజరపటం ముఖ్యమని కేంద్ర కార్యాచరణ సంఘానికి తెల్పారు. గనుక అస్సాంలోని తంతితపాలాశాఖ ఉద్యోగులను కేంద్రకార్యాచరణ సంఘం సమ్మెనుండి మినహాయించిందని తెలుస్తున్నది.

సమ్మె కాలంలో తమ కార్యాచరణను నిర్వర్తిస్తామని వివిధ రైల్వే వర్కర్ల సంఘాలనుండి రైల్వేలమంత్రికి వార్తలు వచ్చాయి.

ఈస్ట్రన్ రైల్వేఉద్యోగుల కాంగ్రెసుకు సంబంధించిన బక్సర్‌శాఖ, ఉత్తరీయ రైల్వే మజ్దూర్ సంఘం కాలూపూర్ రెండుశాఖలు, అఖిల భారత మెడ్యూల్డు కులాలు, మెడ్యూల్డు ట్రైబ్స్ రైల్వే ఉద్యోగుల సంఘాలు మొదలైనవి సమ్మెనుండి విరమించుకుంటున్నామని సందేశాలు పంపినవి.

# కాన్‌స్టబుల్ హత్య

## తాగుబోతుల దురంతం

బరోడా, జూలై 10: గణపతిపురం గ్రామంలో ఒక దర్గాలో నిద్రిస్తున్న ఇద్దరివద్దకు ఇద్దరు కాన్‌స్టబుల్స్ వెళ్ళి తనిఖీ చేయగా పారిపోవాలని దారికాయి. వాటిని తమ అధీనం చేయమని కోరగా ఆ ఇద్దరు ఈపోలీసులు తుపాకులు గట్టిగా లాగేసి దుడములతో పొడిచారు. తలపై గాయాలతగలగా ఒక కాన్‌స్టబుల్ మరణించాడు.

# దక్షిణ భారత ఇనుపపర్తకుల సంఘం

మద్రాసు, జూలై 8: ఈనెల 7 వ తేదీన జరిగిన వార్షిక సమావేశములో 1960-61 కి ఈ క్రింది వారు సౌత్ ఇండియా బారన్ అండ్ హార్డ్ వేరు మర్చంట్సు సంఘం కార్య నిర్వహకులు తిరిగి ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ సి. మయూరనాథం ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఎస్. నరసింహం శ్రీ ఎ. అబ్బాస్‌బాయి, కోశాధికారి శ్రీ యం. సోమసుందరం చెట్టియార్ గౌరవకార్యదర్శి వి.అన్నామలై చెట్టి, శ్రీ అన్నామలై చెట్టి సభ్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎస్. ఏఫ్. హెచ్. అక్బరీ వందనము లర్పించారు.

# 8½ లక్షల యకరాల్లో పత్తిసాగు

## అయిదేళ్ళ సగటుమీద 12% తగ్గుదల

హైదరాబాదు, జూలై 9: ఆంధ్రప్రదేశ్‌లో 1959-60 లో సుమారు 848600 ఎకరాలలో పత్తి వేయబడినట్లు అంతిమ అంచనా నివేదికను బట్టి తెలుస్తున్నది. సవరింపబడిన అంచనా ప్రకారం క్రిందటి సంవత్సరం ఈ పైరు 830900 ఎకరాలలో వేయబడినది. పోతే గడిచిన అయిదు సంవత్సరాలలో సగటున 962900 ఎకరాలలో పండించబడినది. ఈ మొత్తి విస్తీర్ణాన్ని నిరుటి అంచనా విస్తీర్ణంతోనూ, గత అయిదేళ్ళ సగటు విస్తీర్ణంతోనూ పోల్చిచూచినప్పుడు ఇది వాటికంటే వరుసగా నూటికి 2 వంతులు పెరిగినట్లూ, 12 వంతులు తగ్గిపోయినట్లు నిరూపితమవుతుంది.

శ్రీకాకుళం, తూర్పుగోదావరి, చిత్తూరు, హైదరాబాదు, ఖమ్మంజిల్లాలలో నిరుడు వేయబడినంత విస్తీర్ణంలోనే ఈ యేడుకూడా ఈ పైరు వేయబడినది. కాగా విశాఖపట్నం, గుంటూరు నెల్లూరు జిల్లాలలో ఎక్కువ విస్తీర్ణంలోనూ, మిగిలిన జిల్లాలలో తక్కువ విస్తీర్ణంలోనూ వేయబడినది. పశ్చిమగోదావరిజిల్లాలోమాత్రం యీ పైరు చాలా స్వల్పంగా వేశారు.

గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడప, నిజామాబాదు, మహబూబ్‌నగరం, కరీంనగరం, అదిలాబాదుజిల్లాలలో ప్రతి అధికంగా పండించబడుతుంది. రాష్ట్రంమొత్తంలో ఈ పైరు క్రింద వున్న భూమి విస్తీర్ణంలో సుమారు నూటికి 96 వంతులు విస్తీర్ణంయీజిల్లాలదే. ఉత్పత్తి అందనా 116400 టన్నులు. ఇది నిరుటికంటె 9%, గత అయిదేళ్లే సగటు ఉత్పత్తికంటె 1% తక్కువ.

# తోటపల్లి కొండల్లో శాంతి ఆశ్రమం

## దేశముఖ్ దంపతుల సందర్శనం

కాకినాడ, జూలై 9: సి. డి. దేశముఖ్ శ్రీమతి దుర్గాబాయిదేశముఖ్ ఇటీవల ఈజిల్లాలో తోటపల్లి కొండలలోని, శాంతిఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమ నిర్వహణా సంఘం, వారికి స్వాగతం చెప్పారు.

ఆశ్రమాధ్యక్షుడు శ్రీ వి. యల్. యస్. మూర్తి, ఆశ్రమ కార్యక్రమాల నివేదికను సమర్పించారు. శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ తమ ఉపన్యాసంలో శ్రీ ఓంకారస్వామి ఆధ్యాత్మిక ఘనతను కొనియాడారు. శ్రీ దేశముఖ్ ఆశ్రమం ప్రభోధిస్తున్న విశ్వజనీన మతసామ్రదాయాన్ని ప్రస్తుతించారు. సదస్యులను సంబోధిస్తూ శ్రీ ఓంకారస్వామి మహరాజ్ ప్రసంగించారు. పథకం జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ తోటరామస్వామి అధ్యక్షతన వహించారు. ఆశ్రమ కార్యకలాపాల్లో పరిషత్తు సహకరించగలదని ఆయన వాగ్దానం చేశారు. శ్రీయుతులు కె.వి.టి విశ్వనాథం, ఎం. వి. కృష్ణారావు, కాకిన సభ్యుడు శ్రీ పర్యతి సత్యరాజు మొదలగు ప్రముఖులు సభకు హాజరైనారు. ఆశ్రమ కార్యవర్గ సభ్యుడు, శ్రీ ముత్తంగి అయ్యన్న వందన సమర్పణచేశారు. దేశముఖ్ దంపతులు సరాసరి పెద్దాపురానికి బయలుదేరారు. (స్వ. వి.)

# ధాన్యాలు, బొగ్గు, పెట్రోలియం సరఫరాకు ప్రాధాన్యత

## సమ్మెవల్ల రైల్వేలో అంతరాయం కలుగకుండా రైల్వేబోర్డు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూలై 10: రైల్వే బోర్డు ఉత్తర్వుల ప్రకారము రైల్వే అధికారులు రిటైర్డ్ సాంకేతిక ఉద్యోగులను తీసుకోవడం ప్రారంభించారు. జిల్లావారిగా ఉద్యోగాలు యివ్వవలసిన నియమాన్ని పాటించవలసిన అవసరం లేదని రైల్వే అధికారులకు తెలియజేయడమైనది. రైల్వే టెరిటోరియల్ సైనిక యూనిట్లను ఉపయోగించేందుకు కూడా ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. రైల్వే కేంద్రాలలోని అపార్టుమెంటులను, శిక్షణ పొందేవారిని, కూడా ఉపయోగించుకోవచ్చు.

రైల్వే అధికారులు సిలైన్లన్నిరైళ్లను నడిపేందుకు కృషి చేస్తారు. హౌస్గ, ఆహార ధాన్యాలు, పెట్రోలియంను చేరవేసేందుకు ప్రాధాన్యత యివ్వబడుతుందని తెలిసింది. ముఖ్య స్టేషన్‌లలోని రైల్వే సీనియర్ అధికారులు సమ్మె ప్రారంభమైన తర్వాత ఏర్పడే పరిస్థితిని ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన చర్యలకై రాష్ట్ర ప్రభుత్వాలతో సన్నిహిత సంబంధం కల్గి వుంటారు.

పనిలోకి వచ్చేవారికి ప్రయాణ సౌకర్యాలు, భోజనము ఏర్పాట్లు చేయబడినవి.

సమ్మెకాలములో అన్ని క్రాస్ లెవిలింగ్ల వద్ద గేటు మనుషులను ఏర్పాటు చేసేందుకు రైల్వే అధికారులకు అవకాశము కావచ్చు. ప్రయాణికులు, డ్రైవర్లు, రైలుమార్గాని కిరువైపుల గమనించి, రైలు రాకుండ వుంటేనే రైలు మార్గాన్ని దాటవలెనని రైల్వే మంత్రిత్వశాఖ ప్రకటించింది.

## కేరళ ప్రాంతంలో సమ్మె

ఎర్నాకులం, జూలై 10: కమ్యూనిస్టు పార్టీ కేరళశాఖ ఈ నెల 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిత్యావసరాల ధరల్కర్ణాటకోద్యమం ప్రారంభించాలని నిశ్చయించింది. మొదట్లో కొట్టాయం జిల్లాలో ఇది పరిమితమై క్రమేపీ రాష్ట్రమంతా సాగుతుందని పార్టీ ప్రతినిధి చెప్పారు.

## గృహప్రవేశోత్సవం

మద్రాసు, జూలై 10: సినీ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, అడయార్‌లోని పగ్స్ రోడ్డులో కొత్తగా నిర్మించుకున్న "నాగార్జున" గృహప్రవేశోత్సవం నేటి సాయంకాలం వైభవంగా జరిగింది. తెలుగు, తమిళ చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నటీనటులు, ప్రొడ్యూసర్లు, డిస్ట్రిబ్యూటర్లు, పుర ప్రముఖులు, మద్రాసు మంత్రి శ్రీ కక్కన్, మద్రాసు శాసన సభాపతి డాక్టర్ యు. కృష్ణారావు ప్రభృతులు హాజరైనారు. రాత్రి విందు అనంతరం ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ "షహనాయ్" సంగీత కచ్చేరి జరిగింది.

# నందిగామకు మంచి నీరు, పఠనమందిరం

## శాసనసభాపతి, అటవీ శాఖామంత్రి చేతి ప్రారంభం

నందిగామ, జూలై 9: అక్కడ పురంలో శ్రీయుతి అయ్యదేవర మహాలక్ష్మి స్మారకార్థం నిర్మాణమైన పఠనమందిరానికి ఇటీవల అటవీశాఖామంత్రి శ్రీ మల్లిపూడి కళ్ళంరాజు ప్రారంభోత్సవం జరిపారు.

సభకు శాసనసభాధ్యక్షుడు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ కేసాల బుచ్చిరామకృష్ణయ్య శ్రేష్ఠి మంత్రి స్వాగతము చెప్పారు. సభానంతరం నందిగామ పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ కొర్లపాటి చిన మల్లయ్య అతిథులకు అల్పాహారవిందు చేశారు.

తాటి సాయంత్రం మంచినీటి పథకానికి శ్రీ కాళేశ్వరరావు ప్రారంభోత్సవం జరిపారు. సభకు శ్రీ పళ్ళంరాజు అధ్యక్షత వహించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మంతెన సుబ్బారావు, తాలూకా హరిజన సేవాసంఘంవారు మంత్రికి, శాసనసభాధ్యక్షులకు స్వాగతపత్రములు సమర్పించారు. తాలూకా హరిజన సేవాసంఘం అధ్యక్షుడు శ్రీ కేసాల బుచ్చిరామకృష్ణయ్య శ్రేష్ఠి, శ్రీ వేమలవెంకటకేశవరావు పంచాయతీ సంఘం కృషిని కొనియాడారు. శ్రీ కాళేశ్వరరావు ప్రభుత్వ పరిపాలనా విధానాన్ని వివరిస్తూ, సహకార వ్యవసాయమే అధికోత్పత్తికి శరణ్యమని వక్కాణించారు. శ్రీ పళ్ళంరాజుగారు గ్రామాలను స్వయంపోషకత్వముగా చేసుకోవలెనని, అట్లా చేసుకొన్నరోజునే స్వరాజ్యాన్ని నిలబెట్టుకోగలుగుతామని పేర్కొన్నారు. శ్రీ సుంకర సుబ్బారావు వందన సమర్పణం చేశారు.


టుగాన్ ఉపయోగించి

మీ ఇంట్లో ఈగలను, బొద్దింకలను లేకుండా చేయండి.

జాన్సన్ మేనర్స్ అండ్ కం. ప్రైవేట్ లిమిటెడ్.



సర్కార్స్ పాలిటెక్నిక్

(లోగడ సివిల్ ఇంజనీరింగ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ అని పిలువబడేది)

మచిలీపట్నం (స్థాపితం: 1956)

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు సివిల్ (ఓవర్సీస్ డ్రాఫ్ట్స్‌మన్) మెకానికల్, ఎలక్ట్రికల్ శాఖలలో లోయర్ హయ్యర్ గ్రేడ్ కోర్సులు సిటీ అండ్ గిల్డ్స్ (లండన్), ఎ.ఎం.ఐ.ఎం.ఐ. (లండన్), ఆటోమోటివ్ (మోటార్) పరీక్షలకు, రేడియో ఇంజనీరింగ్ పరీక్షలకు శ్రేష్ఠమైన శిక్షణ ఇవ్వబడుతున్నది. కనీస అర్హత ఎస్.ఎస్.ఎల్.సి. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి కేంద్ర రాష్ట్ర ఇంజనీరింగ్ సర్వీసులలో మంచి ఉద్యోగములు గారంటీగా దొరకగలవు. గొప్ప విద్యార్హతలుగల అనుభవశాలురైన ఇంజనీర్ల చే నడిపించబడుచూ రాష్ట్రమంతటిలో హెచ్చు ఫలితములను, పట్టు శాతములు పొందుటకు ప్రఖ్యాతిగాంచిన సంస్థ. ఆంధ్రప్రదేశ్ లో ఈ కోర్సులు ఇదివరకు ఏర్పరచబడియుండలేదు. ప్రాస్పెక్టస్ అడ్మిషన్ ఫారంలకు ఒక రూపాయి ప్రిన్సిపాల్‌కు పంపండి.

శ్రీ సి. హరిబాబు, ఎ.ఎం.ఐ.ఎస్.ఇ., వైస్ ప్రిన్సిపాల్.
,, టి. ఎస్. కృష్ణమూర్తి, బి.ఎస్.సి., డి.ఎమ్.ఐ.టి., ఎం.ఎస్.ఎ.ఇ. (అమెరికా)
,, టి. ఎస్. శారాయణ, బి.ఎస్.సి., డి.ఎమ్.ఐ.టి., (ఎలక్ట్రానిక్స్)
,, ఎం. వి. సుబ్బారావుపాయుడు, రిటా అసిస్టెంట్ ఇంజనీర్.
,, డి. సుబ్బారావు పంతులు, రిటా హైవేస్ సూపర్‌వైజర్.
,, పి. విఠల్ బాబు, లెక్చరర్.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, ఎం.ఇ., ఎ.ఎం.ఐ.ఇ., ప్రిన్సిపాల్, రిటా సూపరింటెండింగ్ ఇంజనీర్.

చాంపియనులకు శక్తి

కె.బి.మంథూరాయ్

ఎనర్జీ ఫుడ్ బిస్కట్లు

"శేషపు పొదుంపు పట్టి విస్తువని"

కె. బి. మంథూరాయ్ అండ్ కం.

# స్వచ్ఛంద సేవకు ప్రజల ముందంజ

## కోకొల్లలుగా విజ్ఞప్తులు

న్యూఢిల్లీ, జూలై 11: సమ్మె జరిగే సమయంలో స్వచ్ఛందంగా సేవచేస్తామంటూ ప్రభుత్వానికి కొల్లలుగా విజ్ఞప్తులు చేరుతున్నాయి. అయితే ఇట్టి వారికి తగు మార్గదర్శకములు, సలహాలు ఇవ్వటానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిని ఆకాశవాణి కేంద్రాలు ప్రసారంచేస్తాయి. ఆ సందర్భంలోనే ముఖ్య ప్రజాహితకరశాఖల పనులు, వేళలు, గురించిన సమాచారంకూడా చెపుతారు.

### మున్షీ సహాయం

భారతీయ విద్యాభవన్ అధ్యక్షులు శ్రీ కె. యం. మున్షీ తమ భవన్‌సిబ్బంది, సమ్మెకాలంలో సహాయ పడగలరని రాష్ట్ర ముఖ్యమంత్రికీ, బొంబాయి పోస్టుమాస్టర్ జనరల్‌కూ, తెలిపారు.

గుజరాత్ గవర్నరు శ్రీ మెహిదీ నవాజ్ తాము, రాజభవనం పరివారం అవసర సమయంలోవచ్చి పనిచేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.

న్యూఢిల్లీలో నిన్న అ. భా. కేంద్ర పబ్లిక్ వర్క్సుశాఖ కార్మికులసంఘం, ఉద్యోగులసంఘం, సమావేశమై, ప్రస్తుత దేశపరిస్థితి దృష్ట్యా, ప్రధాని శ్రీ నెహ్రూపిలుపు పురస్కరించుకునిన్నీ, తమకు అనుబంధించిన కొన్నిశాఖలు సమ్మెలోపాల్గొనరాదని ఆదేశించాయి. ఇవి: కేంద్రపబ్లిక్ వర్క్సు ఉద్యోగులు, ప్రభుత్వ ఎస్టేట్లదైరెక్టరేట్, ఫలపుష్ప శాఖ, డిండం విమానాశ్రయం, నౌకా శిక్షణ కళాశాల, నౌకాకార్యాలయం, కలకత్తాలోని టంకశాల, జాతీయగ్రంథాలయ ఉద్యోగులకాలనీ, కర్నాల్ సబ్-డివిజన్.

న్యూఢిల్లీలోని మహిళా కార్య కర్తల సమావేశం నేడు శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతన జరిగింది. శాంతిని కాపాడాలని, కేంద్రశాఖలు నిర్వహించాలని, నిశ్చయించారు. సమ్మెదారులు వారి కుటుంబాలుకూడా ఈ సమ్మె మూలంగా నష్టపడగలరని హెచ్చరించారు.

బొంబాయిలో నేటి సాయింత్రం జరిగిన కేంద్రఉద్యోగుల సమావేశంలో కార్యాచరణసమితి సభ్యురాలు కుమారి మణిబెన్ కారా ప్రసంగిస్తూ ప్రభుత్వోద్యోగులు తమహక్కులకై పోరాడి విజయం సాధించటానికి నిశ్చయించుకున్నారని చెప్పారు. అయితే ఇంతమాత్రాన ఉద్యోగులు తమ సమ్మెను విదేశీయులు అవకాశంగా తీసుకుని దేశ ఆంతరంగిక వ్యవహారంలో జోక్యంచేసుకొనిస్తారనిగాని, పరిస్థితిని తమకు అనుకూలంగా వినియోగించుకోనిస్తారనిగాని భావించరాదని స్పష్టంచేశారు.

### లోహియా సమరన

కలకత్తాలో ఒక బహిరంగ సభలో సోషలిస్టు నాయకుడు శ్రీ రామమనోహర లోహియా మాట్లాడుతూ సమ్మెను సమర్థించారు. ఇది అంతరంగికంగా రానున్న విప్లవానికి ఒక మెట్టు అని వర్ణించారు. అయితే ప్రభుత్వంగాని సమ్మెనాయకులుగాని అసలు సంగతి తెలుసుకోకుండా ఇది ఏదో పోటీ ప్రదర్శనగా భావిస్తున్నట్లు తోస్తోందన్నారు. అంతరంగికంగా దేశంలో తిగుబాటుచేసి ప్రభుత్వాన్ని మార్చించుకో గలిగే ప్రజలు విదేశీదాడికి లొంగిపోజాలరని గుర్తించాలన్నారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ నగరంలోను, గ్రామాలలోను, ప్రశాంతత కాపాడటానికి ప్రభుత్వంతో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విశ్వాసపాత్రులైన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ నిస్తుందని ప్రకటనలో తెలిపారు.

ఆకాశవాణి బొంబాయి కేంద్రం నుంచి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ ప్రసంగిస్తూ రాష్ట్రప్రభుత్వం ఈసమ్మె కాలంలో ప్రజలకు ఎట్టిఇబ్బందులు కలుగకుండా పరిస్థితిని చక్కదిద్దుతుందని హామీనిచ్చారు. ముఖ్య ఆహారపదార్థాల, ఇతర సరుకుల ధరలు ఆకాశాన్నంటకుండా చూసేబాధ్యత వర్తకులపైవున్నదన్నారు. ప్రజలుకూడా సరుకుదాచటం వంటి సంఘ వ్యతిరేక చర్యలు సాగించరాదని సూచించారు.

### వార్తల ప్రసారానికి అవరోధాలుండవు

వాయిస్ ఫ్రీక్వెన్సీ, టెలిగ్రాఫ్ ఛానెల్స్ మామూలుగా పనిచేసేట్లు చూడటంలో ప్రత్యేకశ్రద్ధ వహిస్తారని తెలిసింది. టెలిగ్రాఫ్ ఛానెల్సుమీదనే టెలిప్రింటరు సర్క్యూట్సు పనిచేస్తాయి. పత్రికా కార్యాలయాలలో టెలిప్రింటర్సుపనిచేసేట్లు, మామూలుగా వార్తలు అందచేయడంలో అవరోధాలు కలగకుండాను చూస్తారు.

# క్యూబా చక్కెర

## కొనుగోలుకు రష్యా సంసిద్ధత

హవానా, జూలై 10: అమెరికా కోటా మార్పులవల్ల క్యూబాకు ఇబ్బంది కలిగితే ఈ సంవత్సరం 7 లక్షల టన్నుల క్యూబా చక్కెర కొనేందుకు శ్రీ నికితా క్రుశ్చేవ్ మాట ఇచ్చారని ప్రెసిడెంట్ ఆస్వాల్డో డోర్టికాస్ నేటి రాత్రి చెప్పారు.

క్యూబా నిధాని డా॥ కాస్ట్రోకు నేడు పంపిన సందేశములో శ్రీ క్రుశ్చేవ్ పై విషయం తెల్పారని ఆ గ్యక్షుడు డోర్టికాస్ చెప్పారు.

క్యూబాలోని కాస్ట్రో ప్రభుత్వం విప్లవాత్మక కమ్యూనిజం అనుపులో వున్నదనే కట్టుకథను క్యూబాపై ప్రయోగించిన ఆర్థిక ఆంక్ష న్యాయమని చెప్పుకునేందుకు, క్యూబాపై సాయుధ చర్యను జరిపేందుకు అమెరికా ఉపయోగించుకున్నదని 'టాస్' నేడు ప్రకటించింది.

గతరాత్రి అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ చేసిన ప్రకటన క్యూబా ప్రభుత్వాన్ని భయపెట్టేందుకు ఉద్దేశింపబడిందని కూడా 'టాస్' తెల్పింది. ప్రధాని క్రుశ్చేవ్ అమెరికాకు చేసిన హెచ్చరికకు జవాబుగా శ్రీ ఐసెన్‌హోవర్ "కమ్యూనిజం పలుకుబడి గల ప్రభుత్వం క్యూబాలో ఉండటం అమెరికా సహించదని" గతరాత్రి ప్రకటించారు. అమెరికా విధించే ఆర్థిక ఆంక్షనుండి తప్పించుకు నేందుకు రష్యా క్యూబాకు ఆర్థిక సహాయము చేస్తుందని, క్యూబా స్వాతంత్ర్య రక్షణకు అవసరమైతే రష్యా సైన్యాలను పంపుకుందని నిన్న క్రెమ్లిన్‌లో జరిగిన ఉపాధ్యాయుల మహాసభలో శ్రీ క్రుశ్చేవ్ చెప్పారు.

క్యూబా ప్రధాని డా॥ కాస్ట్రోకొంచెము అస్వస్థతతో బాధ పడుచున్నందున విశ్రాంతి తీసుకోవలసిందిగ కోరబడినందని నేడిక్కడ ప్రకటించబడింది.

ఈ విషయం క్యూబా విద్యాశాఖ మంత్రి శ్రీ అర్నస్ ఫోహాక్స్ 1 లక్ష మంది కూడిన సభలో వెల్లడించారు. ఈ బహిరంగసభకు డా॥ కాస్ట్రో హాజరు కావలసివుండినది.

---

హైదరాబాదు, జూలై 11: నాంపల్లి రైల్వే స్టేషన్ వద్దగా రైళ్లు అన్నీ ఇవాళ సకాలంలో బయలు దేరుతున్నట్లు తెలిసింది. అయినా అవి ఎప్పటికి అడ్డంగుకు చేరుతాయో తాము చెప్ప లేమని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

# కమ్యూనిస్టు రాజ్యాల మధ్య అభిప్రాయభేదాలు నిజమే

## భారత్‌పై చైనా దుష్ప్రచారాన్ని రష్యా నమ్మలేదట: ప్రత్యక్ష సాక్షి కథనం

న్యూఢిల్లీ, జూలై 10: శాంతి, సమరం గురించి వివిధదేశాల కమ్యూనిస్టు నాయకులమధ్య అభిప్రాయ భేదాలు వున్నమాట నిజమేకాని 1961 లో 22వ సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగేలోగా అవన్నీ రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌కు అనుకూలంగా పరిష్కారమై పోవచ్చునని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ తోపాటు రష్యాలో 15 రోజులు పర్యటించిన పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నారు.

ఈ విభేదాలువున్నట్లు బుకారెస్టు ప్రసంగం విషయంలోకూడా శ్రీ క్రుశ్చేవ్ సూచనగా అంగీకరించారని విలేఖరి వ్యాఖ్యానిస్తున్నారు.

### చైనా-భారత్ వివాదం: క్రుశ్చేవ్ రహస్య ప్రయాణం

పి. టి. ఐ. ప్రతినిధి ఇంకా యిలా తెల్పుతున్నారు.

చైనా-రష్యాలమధ్య చీలికలు నేడు కాకపోతే రేపయినా తప్పకరాగలవని పాశ్చాత్యవర్గాలు భావించడం కేవలం ఊహాజనితం; ఆధారరహితం.

శ్రీ క్రుశ్చేవ్ ఆగ్నేయ ఆసియా పర్యటన ప్రారంభించేముందు రహస్యంగా పెకింగ్‌కు వెళ్ళినట్లు గూఢి అయినది. భారత్ పట్ల మరింత సామరస్యవైఖరి ప్రదర్శించి ఉదారంగా వ్యవహరించవలసిందని శ్రీ క్రుశ్చేవ్ చైనా నాయకులకు గట్టిగా చెప్పారు.

అధికారాయక సమావేశ వైఫల్యంపైన అమెరికా యు-2 గూఢచారి విమానం ఉదంతంపైన భారత్ పై ఖరి సామ్రాజ్యవాదులకు అనుకూలమైనదని తోటి కమ్యూనిస్టు రాజ్యాలను ఒప్పించడానికి చైనా యత్నించినట్లు తెలిసింది.

సోవియెట్ యూనియన్ దీనిని విశ్వసించలేదు. అందుచేతనే ఒకసభలో సోవియెట్ అధ్యక్షుడు అమెరికాలో కొన్నివర్గాల దుశ్చర్యలను భారత్ బాగా గ్రహించి వ్యవహరించిందని ప్రశంసించారు.

క్రుశ్చేవ్‌ను కమ్యూనిస్టు పార్టీ యావత్తూ, సోవియెట్ ప్రజలుకూడా బలపరుస్తున్నారని మాస్కోలోని తటస్థపరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

---

వాతేరు, జూలై 10: ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో శ్రీ పి. అనంత పద్మనాభ శెర్వత్తు. కె. సింటార్సులో శ్రీయుతులు కె. సుబ్బేశ్వర్ ఎ. ఎస్. రామచంద్రరావుకు యం. ఎల్. డిగ్రీ ఇచ్చారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికోత్పత్తి

## ఏప్రిల్ నెల నిదేదికి

హైదరాబాద్, జూలై 10: ఆంధ్రప్రదేశ్ లో 1960 ఏప్రిల్ లో 15,46,000 లగజాల నూలువస్త్రం తయారు అయింది.

"నూలుదారం 32,03,000 పౌనులు, జనుపనార 2469 అన్నులు, రేయాన్ దారం 3,82,000 పౌనులు, రేయాన్ వస్త్రములు 4,12,000 గజములు ఎరువుల ఎరువులు 268 టన్నులు, రసాయనిక ఎరువులు 183 టన్నులు, వెల్డింగ్ గ్యాసులు -ప్రాణవాయువు 808000 ఘనపుటడుగులు — అగ్గిపెట్టెలు, ఒక్కొక్కదానిలో 40 పుల్లలు రబ్బరు 4561 గ్రోసులపెట్టెలు, గాజు 180 టన్నులు, సిమెంటు 60570 టన్నులు, పెట్రోలు 10 టన్నులు, ఆస్బెస్టాస్ సిమెంటు 1725 టన్నులు. బొగ్గు 204,000 టన్నులు, కాగితం 3,000 టన్నులు, చక్కెర 18,017 టన్నులు, వనస్పతి 1092 టన్నులు, సిగరెట్లు 5776 లక్షలు, ఉప్పు 13,58,000 మణుగులు" ఈ నెలలో ఉత్పత్తి జరిగింది.

# ప్రభుత్వవైఖరి మారితే తప్పచర్యలకు ఆస్కారంలేదు

## కేంద్రసిబ్బంది కార్యాచరణసమితి అధ్యక్షుడు శ్రీ జోషీ స్పష్టీకరణ

బొంబాయి, జూలై 11: కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం సభ్యులు శ్రీయస్. యస్. జోషి, శ్రీ నాథ్‌పాయ్ నేటి ఉదయం ఢిల్లీనుండి బొంబాయికి వచ్చారు.

విమానాశ్రయంలో స్వాగతంచెప్పేందుకు చేరిన ప్రముఖ ప్రోద్యోగులు నాయకులిద్దరికి పూలమాలలు వేశారు.

నిన్న ఢిల్లీలో సమ్మెవిరమణకై జరిగిన సంప్రతింపులు విఫలమైనవని, ప్రభుత్వం తన ధోరణిని మార్చుకుంటేతప్ప ఇకమీద సంప్రతింపులకు అవకాశముండదని శ్రీ జోషి పత్రికా విలేఖరులకు తెల్పారు. శ్రీ జోషి, శ్రీ పాయ్ తర్వాతి విమానాశ్రయంనుండి వారి స్వగృహాలకువెళ్లారు.

జీవనవ్యయ ప్రమాణసూచిలో 10 పాయింట్లు పెరిగి 12 నెలలు నిలిచి వున్నట్లయితే జీవనవ్యయప్రమాణసూచిక ప్రకారం కరువుభత్యం యివ్వబడునుందని ప్రభుత్వం ప్రతివాదించింది. దానికి మేము సమ్మతించలేదు. పదిపాయింట్లు పెరగటమే ప్రమాణమయితే, ఆ పెరగటం మూడు నెలలుమాత్రమే నిలిచి వుంటేచాలు. జీవనవ్యయప్రమాణసూచి ప్రకారం కరువుభత్యం యివ్వవలెనని, పెరిగిన దానిలో సగము, అనగా 5 పాయింట్లకు సమానమైన డబ్బు కరవుభత్యంలో కలిపి తీసుకు నేందుకుగూడా మాకు సమ్మతినని ప్రభుత్వానికి తెల్పామని శ్రీ జోషి తెల్పారు.

కరవుభత్యం జీవనవ్యయ ప్రమాణసూచి ప్రకారం యిచ్చేందుకు అనూచిలో 5 పాయింట్ల పెరుగుదల ప్రమాణం గాతీసుకుంటే 6 నెలలు ఆక్రమణము నిలచివుండేదుకయిన, తుదకు సంవత్సరము నిలచివుండేదుకయినా మేము సమ్మతిస్తామని కూడా ప్రభుత్వానికి తెలియజేశాము.

మా ప్రతిపాదనలకు ప్రభుత్వం సమ్మతించలేదు. కనీసవేతన సూత్రాన్ని ప్రభుత్వం ఒప్పుకున్నందున మేము కనీస వేతన కోరికను ప్రభుత్వానికి తగ్గించాము. గనుక మేచివుండపలసింది. అని శ్రీ జోషి చెప్పారు.

మొదటి వేతనసంఘం సిఫార్సు చేసినట్లు జీవనవ్యయ సూచిలోని పెరుగుదల పాయింట్ల పూర్తి విలువని కరవుభత్యంలో కలిపి యివ్వవలసిందిగా మేము కోరాము. ప్రభుత్వపక్షము రెండవ వేతనసంఘం సిఫార్సుప్రకారం జీవనవ్యయ ప్రమాణసూచిలో పెరిగిన పాయింట్ల సగము విలువకు యిస్తామన్నది. అది మాకు కిష్టములేదు. మొదట పేకమీషన్ సిఫార్సుప్రకారం ఒక ఉద్యోగికి 9 రూపాయలు (10 పాయింట్ల పెరుగుదలకు) వస్తుంది. రెండవ వేతనసంఘ సిఫార్సు ప్రకారం రు. 6.6 లు వస్తుంది. ప్రభుత్వము రు 33 యిస్తామంటున్నది.

ప్రభుత్వము మావాదనను పరిశీలించే స్థితిలోలేదు. ఎందుకుమేము తప్పకోనిదీ ప్రతిపక్షానికి ఇంగువల్ల అర్థమవుతుంది. ప్రభుత్వం దీనిని ప్రభుత్వ ప్రతిష్టకు సంబంధించిన విషయంగా మారుస్తున్నారు.

నేటిరాత్రికి సంయుక్త కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ పీటర్ ఆల్వేర్స్ బొంబాయికి వస్తారని శ్రీ జోషి తెల్పారు.

# గుజరాత్ గవర్నరు జీతం

## మరికొంత తగ్గించుకోడానికి మెహిదీ నిర్ణయం

అహమ్మదాబాదు, జూలై 11: గుజరాత్ గవర్నరు శ్రీ మెహిదీ నవాజ్ తమ జీతపు తెములలో మరో రు 200 తగ్గించుకోవాలని నిశ్చయించారు ఇలా ముత్తం రు 1001 వరకు తగ్గించుకున్నారు.

రాష్ట్రపతి తమ జీతంలో కొంత తగ్గించుకున్న వారలు పదివాకతాము ఈ నిర్ణయానికి వచ్చినట్లు ముఖ్యమంత్రికి వ్రాశారు

# నేపాల్ నుంచి రష్యా అధికారి బహిష్కారం

## మరికొందరిపై తీవ్ర విమర్శ

ఖాట్మాండూ, జూలై 10: నేపాల్ విదేశాంగశాఖ ఫిర్యాదుచేసిన ఫలితంగా ఇక్కడి సోవియెట్ రాయబారి కార్యాలయంలోని ప్రథమ కార్యదర్శి శ్రీ సాకొలాన్ నేపాల్ నుండి వెళ్లివలసివచ్చిందని "మదర్ లాండ్" అనే ఆంగ్ల దినపత్రిక ప్రకటించింది

క్రిందటినెల నేపాల్ విదేశాంగశాఖ సోవియెట్ రాయబారి శ్రీ జర్బోడిన్‌కు ఆయన కార్యాలయంలోని చాలామంది అధికారుల చర్యలు సంతృప్తికరంగా లేవని ఫిర్యాదుచేసింది.

# మాస్కో-న్యూయార్కు రాకెట్ ప్రయాణాలు

మాస్కో, జూలై 9: ఇక్కడ 1967 లో జరిగే అంతర్జాతీయ ప్రదర్శన సమయానికి న్యూయార్కుకు 25 నిముషాలలో రాకెట్‌లో ఇక్కడనుంచి వెళ్లివచ్చునని ఒక సోవియట్ శాస్త్రజ్ఞుడు జోస్యం చెప్పారు.

మాస్కో కమ్యూనిస్టుల పత్రికలో ఒకవ్యాసం వ్రాస్తూ శ్రీ పాక్రోవస్కీ అనే ఈ శాస్త్రజ్ఞుడు 1967 నాటి ప్రయాణీకుల రాకెట్ 10 అంతస్తుల భవనం అంత ఎత్తుగా వుండగలదని సూచించారు. ఇది చుట్టఆకారంలో వుంటుందని, రెక్కలు వుంటాయని, మామూలు విమానాశ్రయంలో కాక, సముద్రంలో దిగుతుందని, వర్ణించారు. అయితే వాతావరణంలోకి తిరిగి ప్రవేశించగలడానికి తగు బాధలు వుంటాయని వివరించారు.

సూర్యకిరణాల పరిశీలనా నిపుణుడు శ్రీ యల్. వి. కుర్చనోవ్ తాను ఆ సమయానికి అంతరిక్షనౌకలో ఎక్కాలని ఉబలాట పడుతున్నట్లు వ్రాశారు.

# ఆరణియార్ ప్రాజెక్టు వప్పగింత

హైదరాబాద్, జూలై 11: సభాపతి శ్రీ కాళేశ్వర రావు కోర్కెపై పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఒక ప్రకటన చేస్తూ ఆరణియార్ ప్రాజెక్టును జూన్ 30 లేదీన అంధ్రప్రదేశ్‌కు వప్పగించినట్లు ప్రకటించారు.

# హైదరాబాదులో మరణాగళ్ల తయారీ

## ఒక సంసకు లైసెన్సు ఇవ్వాలని భారత ప్రభుత్వ ఆలోచన

హైదరాబాద్, జూలై 11: మరణాగళ్లు తయారుచేయుటకు హైదరాబాద్‌లోనిఒక వ్యాపార సంస్థకు లైసెన్సు ఇచ్చేవిషయం భారతప్రభుత్వమువారి ఆలోచనలో ఉన్నట్లు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇవాళ శాసనసభలో శ్రీ యం. నాగిరెడ్డికి చెప్పారు.

మరోప్రశ్నకు సమాధానం ఇస్తూ చౌకధర కార్లను తయారుచేసే పథకమేదీ ఆలోచనలో లేనట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. జపాన్ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో కెమెరాల ఫాక్టరీ స్థాపించే ఆలోచనకూడా లేదని అన్నారు.

నల్గొండజిల్లా, నాడపల్లి (వజీరాబాద్)లో సహకారపద్ధతిని సీమెంటు ఫాక్టరీని ఏర్పాటుచేయాలని నిశ్చయించలేదనికూడా ముఖ్యమంత్రి చెప్పారు.

### లావునీ భూములకు అప్పులు

హైదరాబాద్ జూలై 11: ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇవాళ శాసనసభలో శ్రీమతి సుమిత్రాదేవి ప్రశ్నకు సమాధానం ఇస్తూ చక్కనైన పట్టాలువుంటే తక్కావీ అప్పు నిబంధనల క్రింద 'లావునీ' భూములకు కూడా అప్పులిస్తారని చెప్పారు.

ఆంధ్రప్రాంతంలో 'లావునీ' భూముల విక్రయంపై గల నిర్బంధాలను రద్దు చేస్తామని అన్నారు.

### లారీ ప్రమాదాల్లో 243 మంది మరణం

1959-60 సంవత్సరంలో రాష్ట్రంలో లారీ ప్రమాదాల ఫలితముగా 243 మంది మరణించినట్లు విద్యామంత్రి శ్రీ కాళారెడ్డికి తెలియ జేశారు. ఇంతవరకు పరిహారక్రింద రు 8200 చెల్లించినట్లు చెప్పారు. ప్రమాదాల నివారణకు మోటారు వాహనాల నిబంధనలను ఖచ్చితముగా అమలు జరపవలసిందిగా వుత్తర్వులు జారీ అయినట్లు తెలియజేశారు.

అడవులశాఖ మంత్రి శ్రీ యం. పల్లంరాజు శ్రీ రాజగోపాలు వాయదు ప్రశ్నకు సమాధానము ఇస్తూ 1959-60 అడవుల పరిశోధన ప్రచారముక్రింద రు 11 వేలు ఖర్చు అయినట్లు తెలియజేశారు.

# కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీ

## ఖోస్లా అవార్డును మార్చేందుకు ఒప్పుకొనేది లేదని ఆర్థికమంత్రి స్పష్టీకరణ

హైదరాబాదు, జూలై 11 కృష్ణా గోదావరిజలాల పంపిణీ విషయంలో 1951 లో ఖోస్లా ఇచ్చిన అవార్డును మార్చుచేయడానికి రాష్ట్రప్రభుత్వము సుతరాము అంగీకరించదని, అటువంటి ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటిస్తుందని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇవాళ రాష్ట్ర శాసనసభలో 1960-61 అనుబంధ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

సభవారు రు 2940 నేల పద్దును ఆమోదించారు.

"వార్ధవు హైదరాబాదు రాష్ట్రంలోని కొన్నిప్రాంతాలు బొంబాయి మైసూరు రాష్ట్రాలకు మారినఫలితంగా ఏవైనా కొద్ది సర్దుబాట్లు అవసరమైతే వాటిని చేసుకోడానికి అభ్యంతరంలేదని శ్రీ రెడ్డి అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టుసంగతి ప్రస్తావించి బొంబాయి ప్రభుత్వ అభ్యంతరం అర్థంలేనిదని, ఆ అభ్యంతరాలను బొంబాయి ప్రభుత్వం సహేతుకమైనవిగా రుజువు పరచుకోజాలదని, బొంబాయి ప్రభుత్వవైఖరి నిజంగా తనకు ఆశ్చర్యం కల్గించిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతమటుకు 1951 నాటి ఖోస్లా అవార్డును మార్చడానికి ఒప్పుకొనేదిలేదని స్పష్టంచేశారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికకాలంలో, మైనర్ ఇరిగేషన్‌కు ప్రోత్సాహమిచ్చేందుకు ప్రభుత్వం సాలీవారు. 3 కోట్లు ఖర్చు పెడుతుందని, డబ్బు లేనందున మధ్యరకం ప్రాజెక్టుమీద ఆర్థికభారం పెట్టడానికి వీలుండదని, తృతీయ ప్రణాళికలోకూడా మూడోవంతు ఇరిగేషన్‌మీదనే ఖర్చు పెట్టదలచారు. అయితే ఇందులో 90 కోట్లు నాలుగు పెద్దప్రాజక్టులైన నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువకాల్వ, పంశధార, పోచంపాడు ప్రాజక్టులకే కావలసి ఉంటుందని చెప్పారు.

నాగార్జునసాగర్ జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం తీసుకోనందుకు ఆయన ఆశ్చర్యం వెల్లడిస్తూ ఈ ప్రాజెక్టును కేంద్రం తీసుకొన్నట్లయితే మధ్యరకం ప్రాజెక్టులకు తగినంతడబ్బు మిగిలిఉంటే దన్నారు.

# కర్నూలు వద్ద తుంగభద్ర వంతెన

## గవర్నర్ శ్రీ సచార్ చే ప్రారంభం

కర్నూలు, జూలై 10: కాశీకన్యాకుమారి జాతీయ రహదారిమీదవున్న ప్రధానమైన వంతెనకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నేడిచ్చట ప్రారంభోత్సవం చేశారు.

కర్నూలు పట్టణానికి మూడుమైళ్ళ దూరంలో తుంగభద్రనదికి నిర్మించిన ఈవంతెనకు 27½ లక్షల రూపాయలు ఖర్చుజరిగింది. వంతెన పొడవు 2032 అడుగులు. ఆంధ్ర తెలంగాణాల మధ్య సరాసరి రాకపోకలకు ఉపకరిస్తున్న వంతెనలలో ఇది మూడవది. మొదటిది నాగార్జున సాగర్ వద్ద నిర్మించారు. రెండవది కృష్ణానదికి రంగాపురంవద్ద నిర్మిస్తున్నారు. ఈవంతెన నిర్మాణంతో హైదరాబాదు-కర్నూలు మధ్య చేయవలసిన రోడ్డు ప్రయాణపుదూరం తగ్గిపోతుంది.

ప్రభుత్వం చీఫ్ ఇంజనీర్ శ్రీ గుప్తా నీ స్వాగతిస్తూ ప్రసంగించారు. మాపరం లెండింగ్ ఇంజనీరు శ్రీ ఆర్. రామమోహనరావు వందన సమర్పణ గావించారు.


టిక్-20

ఒక టాటా-ఫైజర్ ఉత్పత్తి

నల్లులను చంపును






శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

I శ్రీరంగం, ధనుష్కోటి, రామేశ్వరం, కన్యాకుమారి వగైరా 47 క్షేత్రములు, దర్శింపగల సంపూర్ణ దక్షిణదేశ యాత్ర 25-7-60 లేదీన రాయపతినుండి బయలుదేరును. రెండుపూటల బ్రాహ్మణ భోజనము, సత్రం బాడుగలతో సహా రు. 125/-లు మాత్రమే. II కాశీ, గయ, ప్రయాగ, హరిద్వారం, రాజకోట్, జాంనగర్, ద్వారక మొదలుగాగల 41 పుణ్యక్షేత్రములుచూపగల సంపూర్ణ ఉత్తరదేశ కాశీ యాత్ర 29-8-60 లేదీన మద్రాసు సెంట్రలు స్టేషన్‌నుండి బయలుదేరును. రెండుపూటల బ్రాహ్మణ భోజనముతోసహా రూ 350/-లు.

వివరములకు: కె. యస్. చౌదరి, బి. ఏ., తిరుపతి, చిత్తూరు జిల్లా.



పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి...




ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం

నహాన్

అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి

టాటా ఉత్పత్తి



కాన్‌టాబ్

గర్భనిరోధక మాత్రలు

అతి నమ్మకమైనవి

వైద్యుల సంప్రదింపుకారం వాడాలి

PGST 54



డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని వుండకుండు, పోస్టల్ ట్యూటరిన్ పొంది ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఈ చిరి ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College, (AM) Jullunder City.







Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad.
Phone: Madras 2444 & 24247 Hyderabad: 4704.